సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం । 6 । డిసెంబర్ । 2024 । పేజీలు : 20



## కలెక్టర్ సారు మా గురుకులంకు రండి... మా బాధలు వినండి

విద్యార్థుల కోసం వండిన
అన్నం గిన్నెలో టీ గ్లాస్

గురు నానక్ జయంతి నాడు విద్యార్థులకు
సమయానికి మధ్యాహ్న
భోజనం పెట్టని వైనం

విద్యార్థులతో పారిశుధ్య
పనులు,విద్యార్థులపై
అసభ్య పదజాలం వాడటం

ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న వైనం,
ప్రత్యేక అధికారితో సమస్యలు
చెప్పుకున్న విద్యార్థులు



5 లో




## సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు...?

ఎప్పుడు వస్తారో... ఎప్పుడు వెళ్తారో
ఎవరికి తెలియదు

సర్పంచులు లేరు...
పర్యవేక్షణ కరువు...?

ప్రేక్షక పాత్రలో
ప్రత్యేకపాలనాధికారులు...?

2 లో



# షష్టి జాతరకు సర్వం సిద్ధం

ఈ నెల 6(నేటి) నుండి 12 వరకు
నిర్వహించనున్న జాతర

అత్యంత వైభవంగా నిర్వహించే బోనం ఘట్టానికి సర్వం సిద్ధం
తరలిరానున్న భక్తులు

పరకాల, డిసెంబర్ 05, సూర్య న్యూస్, పిలిస్తే... పలుకుతూ.. భక్తుల కోరికలను నెరవేరుస్తు భక్తుల కొంగు బంగారంగా ... సుప్ర సిద్ద శైవ క్షేత్రంగా వెల్లువిరుస్తున్న శ్రీభవానీ కుంకుమేశ్వరస్వామి షష్ఠి జాతర కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం చేశారు. 1265లో హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో శ్రీభవానీ మిగతా 2లో..

సూర్య
విలేకరులు కావలెను
వరంగల్, హనుమకొండ అర్బన్ పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.
వరంగల్ అర్బన్ పరిధిలో...
కార్పొరేషన్, ఎనుమాముల మార్కెట్, న్యూ శాయంపేట, వరంగల్ టౌన్, కరీమాబాద్, పోచమ్మమైదాన్
హనుమకొండ అర్బన్ పరిధిలో...
మడికొండ, కె.యు., భీమారం, నయీంనగర్, బాలసముద్రం, సుబేదారి.
ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెం
9885221755

## యూనియన్ బ్యాంకులో నిలిచిపోయిన సేవలు

ఇబ్బందులు పడుతున్న
ఖాతాదారులు




3 లో

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ తూర్పు లో రూ.1.35 కోట్ల తో
అభివృద్ధి పనులు

ఎంజీఎం లో ఓపి రోగుల కోసం
కంప్యూటర్ కౌంటర్లు,ఫార్మసీ కౌంటర్లను
మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్
డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్
డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి
ప్రారంభించిన రాష్ట్ర అటవీ,
దేవాదాయ, పర్యావరణ శాఖ
మంత్రి కొండా సురేఖ



2 లో



## మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో

# విస్తృత తనిఖీలు




వరంగల్ క్రైం డిసెంబర్5 మేజర్ న్యూస్ సూర్య : మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఓ రమేష్ అద్వర్యంలో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా,వాహనాలు, దుకాణాల తనిఖీలు మరియు లెనిన్ నగర్,అర్టిఎ ఏరియా ప్రజలతో పలు విషయాల పై చర్చించారు.తనిఖీలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను పోలీసులు తనిఖీ చేయగా మూడు దుకాణాల్లో నిషిద్ధ పొగాకు విక్రయిస్తున్న ఆయా దుకాణదారులపై కేసులు నమోదు చేశారు.లెనిన్ నగర్లోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి,ప్రజలతో పలు విషయాల పై సంభాషించారు. అనుమానిత వ్యక్తులు లేదా అత్యవసర పరిస్థితులు గమనిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలను కాపాడట మామునూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి ఇటువంటి తనిఖీలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని తెలిపారు.ప్రజలందరూ సహకరించి శాంతియుత వాతావరణాన్ని నిర్మించాలని కోరారు.పోలీసుల పనితీరుపై ప్రజలకు విశ్వాసం కల్పించడం. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారాన్ని పొందడం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని అన్నారు.ఈ తనిఖీల్లో ఎస్సలు శ్రీకాంత్,కృష్ణవేణి లు,కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన ఆలయ ఉత్సవ కమిటీ



పరకాల, డిసెంబర్ 0 5, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవం కు హాజరుకావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో కలిసి ఈనెల 6 నుంచి 12 వరకు జరిగే మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అందజేశారు.

# షష్టి జాతరకు.... సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

కుంకుమేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారు .నాటి నుండి నేటి వరకు ఆలయంలో పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 6వ తేది(నేటి )నుండి 12వ తేది వరకు షష్ఠి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులు, పూజారులు, పాలక వర్గం సర్వం సిద్దం చేశారు. జాతరలో భాగంగా షష్ఠి బోనంను ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ ఇంటి నుండి ఊరేగింపుగా వేలాది మంది భక్తుల శివనామస్మరణల మధ్య షష్ఠి బోనంను అత్యంత వైభంగా ఆలయానికి తీసుక వస్తారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనగా మహిళలు బోనంకు మంగళహారతులు ఇస్తూ దండం పెట్టుకుంటు బంగారం(పసుపు) తీసుకుంటారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామికి మొక్కులు సమర్పించుకుంటారు. జాతరను పురస్కరించుకొని ఆలయాన్ని లైట్లు, పూలతో అలంకరించారు. ఏటా మార్గశిర పంచమి నుంచి ఏకాదశి వరకు నిర్వహిస్తున్న జాతరకు వందల ఏళ్ల నాటి చరిత్రఉంది

**1265 నుండి ....** 12వ శతాబ్దంలో ఒక రైతు భూమిని దున్నుతుండగా నాగలికి రాయి అడ్డు వచ్చింది. తవ్వి చూడగా శివలింగం కనిపించింది. వెంటనే రైతు ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి తాత్కాలికంగా పందిరి వేశాడు. తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకుని నిద్రిస్తుండగా రైతు కలలో స్వామి వారు కనపడి ప్రతిష్టించాలని తాను శ్రీకుంకుమేశ్వర స్వామిగా తెలిపారు.





అనంతరం రైతు స్వామి వారిని పసుపుతో అలంకరించి మరునాడు వచ్చి చూడగా కుంకుమగా మారింది. అప్పటి నుంచి స్వామిని శ్రీభవానీ కుంకుమేశ్వరస్వామిగా శైవాగమ సంప్రదాయం ప్రకారం పూజలు అందుకుంటున్నారు. కాగా పసుప, కుంకుమగా మారిన రోజు నుండి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి జాతరగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. వందల ఏళ్ల నుంచి జాతరలో బోనం, బండ్లు తిరుగుట స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

**నేటి నుంచి జాతర ప్రారంభం ....** నేటి నుండి జాతర ప్రారంభం అవుతుందని అర్చకులు తెలిపారు. 6వ తేది శుక్రవారం రాత్రి 7.35 నిమిషాలకు ఆనతి కట్టుట, అష్టదిగ్బంధన,సకలీకరణ , పూర్వక మహాశివార్చన, ఉత్సవ అనుజ్ఞ, 7వ శనివారం తేది సాయంత్రం 4 గంటలకు వంశ పారంపర్య అర్చకుని గృహము నుండి శ్రీ సుబ్రహ్మమణ్య షష్టి జాతర బోనము ప్రారంభం, బండ్లు తిరుగుట, 8వ తేది ఆదివారం ఉదయం విఘ్నశ్వర పూజ, అంకురార్పణ సాయంత్రం 6.15 నిమిషాలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవము, 9వ తేది సోమవారం నిత్యాహ్నికం , చందనోత్సవము, సధస్యం, సరస్వతి పూజా, 10వ తేది మంగళవారం నిత్యాహ్నికం నాకబలి, తాంబూతోత్సవము, 11వ తేది బుధవారం అన్నపూజోత్సవము, 12వ తేది గురువారం వృషభ వాహన సేవ, త్రిశూల స్నాన్నం, ధ్వజావరోహణం, మహదాశీర్వచనం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ తెలిపారు.

# డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టిన కారు

## వ్యక్తికి గాయాలు

ములుగు రూరల్, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ వద్ద గురువారం సాయంత్రం పెట్రోల్ బంక్ ఎదుట కారు డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్కు చెందిన రాజమౌళి కి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదు నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం





ములుగు వచ్చిన రాజమౌళి జంగాలపల్లి బంకులో పెట్రోల్ పోయించుకుని తిరిగి వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై ఒక్కసారిగా వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టింది. కారు లో బెలూన్స్ ఓపెన్ అవడంతో అందులో ప్రయాణిస్తున్న రాజమౌళికి స్వల్ప గాయాలు కాగా 108 లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్

పరకాల, డిసెంబర్ 05, సూర్య న్యూస్, తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ పరీక్ష గణితం జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల స్థాయి లో ప్రథమ స్థానం జి. జశ్వంత్ , ద్వితీయ స్థానం సిహెచ్ అజయ్, సబ్జెక్ట్ టీచర్ గా కె. ఉదయ్ కిరణ్‌లను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి గౌస్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, సరస్వతి, రవీందర్, రజిత, వినయ్ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు...?

## ఎప్పుడు వస్తారో... ఎప్పుడు వెళ్తారో

## ఎవరికి తెలియదు

## సర్పంచులు లేరు... పర్యవేక్షణ కరువు...?

## ప్రేక్షక పాత్రలో ప్రత్యేకపాలనాధికారులు...?

కన్నాయిగూడెం, డిసెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని 11గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీలకు వస్తూ అంతా సక్రమమే అని మండల, జిల్లా స్థాయి అధికారులకు



తప్పుడు నివేదికలు పంపిస్తూ, డ్యూటీకి వచ్చినా రాకున్నా నెల నెల జీతాలు మాత్రం పూర్తి స్థాయిలో సక్రమంగా తీసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉండాలని నిబంధనలు ఉన్నా కూడా పర్యవేక్షణ చేయాల్సిన ప్రత్యేక పాలనా




ధికారులు తమ డ్యూటీలు మాత్రమే చేస్తూ అదనపు బాధ్యతల్లో నిర్లక్ష్యంగా ఉండటం కారణంగా పంచాయతీ కార్యదర్శులు విధులకి డుమ్మా కొడుతున్నట్లు ఆయా గ్రామాల్లో వినికిడి. పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా 5కిలోమీటర్ల లోపే నివాసం ఉండాలని గతంలోనే ఆదేశాలు ఉన్నా కూడా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏటూరునాగారం నుంచి విధులకి హాజరు కావడం జరుగుతుంది. గత నెలలోనే సంబంధిత మంత్రి ఆదేశాలు ఇచ్చిన కూడా మంత్రి ఆదేశాలు బేఖాతరు చేస్తూ స్థానికంగా ఉండటం లేదని వాదనలు ఉన్నాయి.మౌళిక వసతులు లేవని కుంటి సాకులు చెప్పే పట్టణా




లల్లో ఉండి మధ్యాహ్నం సమయంలో విధులకి రావడం జరుగుతుందనేది జనమెరిగిన సత్యం. ఒక్కరు ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండటం జరుగుతుంది. పూర్తి స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉంటే పనులు పూర్తి స్థాయిలో జరుగుతాయని మండల ప్రజల అభిప్రాయం.ఉదయం 7గంటలకి గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్ల సహాయంతో పరిశుద్ధ్య పనుల్లో సెల్ఫీ ఫోటోలు పెట్టాలని ఆదేశాలు ఉన్నా కూడా ప్రభుత్వ ఆదేశాలను ఏ ఒక్కటి కూడా పాటించడం లేదనే వాదనలు ఉన్నాయి.స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డ్స్, పల్లె ప్రకృతి ప్రాంగణాలకు సంబంధించిన నిర్వహణ పనులు గాలికి వదిలేయడంతో పిచ్చి మొక్కలు మొలిచి అందవిహీనంగా మారిపోతున్నాయని మండల ప్రజలు బహాటంగానే మాట్లాడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు..

---

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

### ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

### బిజెపి నేతల డిమాండ్



గణపురం రూరల్, డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజలను 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి అన్నారు గురువారం గణపురం మండల కేంద్రం నుండి బిజెపి శ్రేణులు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహిస్తూ ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల హామీలతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని నినాదాలు చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రైతు రుణమాఫీ పేరుతో మహాలక్ష్మి పథకం పేరుతో ఈ విధంగా 6 గ్యారంటీలో పేరుతో తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఏడాది కాలం గడిచిన ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు కావడం లేదని ప్రజలను చైతన్యవంతులను బిజెపి పార్టీ చేయాలనే ఉద్దేశ్యంతో బైకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెన్నంపల్లి పాపయ్య నాగపురి రాజమౌళి గౌడ్ కన్నం యుగేందర్ జన్నె మొగిలి నవీన్ రావు భాస్కర్ రావు మంద మహేష్ మాదాసు మొగిలి గౌడ్ ఆకుల శ్రీనూ హరిలాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొయ్యూరు రైతు వేదికలో

## ప్రపంచ మృతిక నేల దినోత్సవం

### రైతులకు అవగాహన కల్పించిన

### వ్యవసాయ అధికారి శ్రీజ



మల్హర్, డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో 'ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం వ్యవసాయ అధికారి శ్రీజ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీజ మాట్లాడుతూ నేల అనేది మనకి చాలా అవసరం అని అన్నిటికంటే ముఖ్యమైనది అంతేకాక నేల ఎంత సారవంతంగా ఉంటుందో మనకి మన పంట దిగుబడి కూడా అంతే బాగుంటుంది పేర్కొంటూ..మన నేలని మనం కాపాడుకోవాలి అని వెల్లడించారు కలుషితం చేయకుండా చూసుకోవాలని పలు సూచనలు చేస్తూ వరి కొయ్యలను కాల్చకుండా మనం బయట నుండి పంటకి ఎంత ఇచ్చినా కూడా నేల సారవంతంగా లేకపోతే మనం అనుకున్న ఫలితాలు మనకి దక్కవు అందుకని నేల ఎంత ముఖ్యమైనదో అని తెలుసుకోవడానికి దాని విలువ గుర్తించడానికి గురువారం రోజున ప్రపంచం మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శిరీష సంధ్య ,మరియు రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన చాపర్తి సుధాకర్ కుమారుడు చాపర్తి ముక్తానంద మరణించిన విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు,కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్,సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి రెడ్డి,మదాసీ రాంబాబు మృతుని కుటుంబానికి అందచేశారు.రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు,ఉప సర్పంచ్ పోగాకు బిక్షపతి,కోల కుమారస్వామి,కర్ణకంటి రామూర్తి, దోనికెల రాములు,దౌడు రాజు, ఇనుముల ప్రభాకర్,దౌడు రాజేష్ ,పసుల యుగేందర్, మహ్మద్ షరీఫ్, సుధాకర్,సతీశ్ మేకల సుమన్, చాపర్తి రమేష్ , రాజమౌళి , కృష్ణ స్వామి , సాంబయ్య, ప్రభాకర్ పవిరాల రాజు, సింగరపు సాయి, యాకయ్య ,చాపర్తి కొమరమ్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు లో నిలిచిపోయిన సేవలు

### ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు




గణపురం, డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఆన్ లైన్ సేవలు తరచూ నిలిచిపోతుండడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే ఖాతాదారులు బ్యాంకులో సేవలు నుంచి పోవడం వల్ల తమ పనులు పూర్తికాక నిరాశతో వెనుదిరిగిపోతున్నారు. మండలంలోని అన్ని బ్యాంకుల కన్నా ఎక్కువ ఖాతాదారులున్న యూనియన్ బ్యాంకు లో తరచూ సేవలకు అంతరాయం కలుగుతుండడంతో ఖాతాదారులకు తిప్పలు తప్పడం లేదు ప్రతిసారి బ్యాంకు లావాదేవీల కోసం వచ్చి ఆన్లైన్ పనిచేయడం లేదని తిరిగిపోయిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా బ్యాంకు ఆన్ లైన్ సేవలు సక్రమంగా ఉండేలా చూడాలని బ్యాంకుఅధికారులను ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.



# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

### క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడిన కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 5 (మేజర్ న్యూస్): క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ని ప్రారంభించినారు. కలెక్టర్ క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి తనలోని క్రీడా ప్రావీణ్యాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8వ తేది వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా గురువారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీ ల పరిధిలో 7, 8వ తేదిలలో మండల పరిధిలో 10 నుండి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుండి 21వరకు నిర్వహించడం జరుగుతుందని, సీఎం కప్ 2024లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండారపల్లిలో కబడ్డీ, ఏటూర్ నాగారంలో హ్యాండ్ బాల్ క్రీడలలో తంగేడు మైదానం లో క్రికెట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇంచార్జీ తుల రవి, క్రికెట్ కొచ్ ఇన్చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్ధన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









### ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా

## స్పోర్ట్స్ మీట్



జనగాం అర్బన్, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మకంచ స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బౌలింగ్ చేయగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బ్యాటింగ్ తో అదరగొట్టారు.అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బ్యాటింగ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బౌలింగ్ చేయగా డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బ్యాటింగ్ తో క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో ఏసీపీ పార్థ సారథి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ డివిజన్ ఉద్యోగులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెంచాలి

### మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచేలా చూడాలని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల పురోగతి, సిబ్బంది ఖాళీలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాల పనుల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేస్తూ, ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పన అవసరమైన పరికరాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు.ఖాళీ పోస్టులపై వివరాలు అందచేయాలని సూచించారు. 63 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పురోగతిలో ఉన్నాయని పనులు వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం చేసే కాంట్రాక్టురుకు నోటీసులు జారీ చేసి వేగవంతం చేయాలన్నారు. 10 ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి స్థల సమస్య ఉందని కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓలకు నివేదికలు ఇవ్వాలని వైద్యాధికారికి సూచించారు. చిట్యాల, మహాదేవ పూర్ కమ్యూనిటి ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలు వేసేందుకు షెడ్ నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కోడూరు నవీన్, కుమార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ర్యాంజేంద్ర ప్రసాద్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ సారు మా గురుకులంకు రండి..

# మా బాధలు వినండి

### విద్యార్థుల కోసం వండిన అన్నం గిన్నెలో టీ గ్లాస్

ఇనుగుర్తి, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వంట గదులను,వండిన భోజనాన్ని పరిశీలించారు.తనిఖీలో భాగంగా ప్రత్యేక అధికారి తమ బృందంతో స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి సమస్యలు అడగగా సరిగ్గా ఉడకని భోజనం,నీళ్లతో కూడిన కూరలు,త్రాగడానికి మినరల్ వాటర్ లేక బోర్ నీళ్లు త్రాగుతున్నామని,రాత్రివేళ బాత్రూంలకు పంపడం లేదని పలు సమస్యల గురించి అధికారులతో మొరపెట్టుకున్నారు.ఇదే క్రమంలో సూర్య పత్రిక రిపోర్టర్ నిజ నిజాలు తెలుసుకోవడానికి విద్యార్థినిలను అడిగి తెలుసుకోగా సరైన భోజనం, త్రాగడానికి మంచినీరు,నీళ్లతో కూడిన కూరలు,సరైన సమయానికి పెట్టని మధ్యాహ్న భోజనం,రాత్రి భోజనం,విద్యార్థులకు సరిపడేంత పెట్టని మాంసాహారపు కూరలు,విద్యార్థులతో పారిశుధ్ద్య పనులు,ప్రిన్సిపాల్ విద్యార్థులను అసభ్య పదజాలాలతో తిట్టడం వంటి సమస్యలను చెప్పుకుంటూ బాధపడ్డారు.





అంతేగాక నవంబర్ 15 గురు నానక్ జయంతి నాడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సాయంత్రం 5గంటలకు పెట్టారని అప్పటివరకు ఆకలితోనే ఉంచారని చెప్పుకున్నారు.ఎలాగైనా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని పలువురు విద్యార్థులు కోరుకుంటున్నారు. పాఠశాలలో తనిఖీలు జరుగుతున్నాయని ముందస్తు సమాచారం ఉండడంతోనే రుచికరమైన అన్నం మరియు కూరలు వండి పెట్టారని,ఇలా పలు మార్లు పాఠశాలలో తనిఖీలు చేసిన ఎలాంటి ఉపయోగం లేదని విద్యార్థులు చెప్పుకుంటూ వచ్చారు.ఇదిలా ఉండగా వంటగదిలో వంట మనుషులు తాము త్రాగడానికి తయారు చేసుకున్న టీ ఎక్కడ చల్లారుతుందని ఏకంగా విద్యార్థుల కోసం అప్పుడే వండిన అన్నం గిన్నెలో పెట్టి వేడి చేస్తుండడంతో ఆ చిత్రం సూర్య రిపోర్టర్ కు చిక్కింది.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జోనల్ అధికారి స్వరూప రాణి,ఇనుగుర్తి ఇన్చార్జ్ తాహశీల్దార్ ఆకుల రవి,క్వాలిటీ చెక్ మేనేజర్ శంకరయ్య,ప్రిన్సిపాల్ జయ,ఐలయ్య,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



### 8న కాంగ్రెస్ విజయోత్సవ సభను

## విజయవంతం చేయాలి

చిట్యాల, డిసెంబర్ 5 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 8న నిర్వహించే విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూట్ల తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలో ఈ నెల 8న జరిగే విజయోత్సవ సభకు జిల్లా మంత్రులు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని గ్రామాల వారిగా జనాన్ని ఎక్కువగా తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ప్రజలను తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్య నారాయణ, కామిడి రత్నాకర్ రెడ్డి, జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, చిలుకల రాయకొమురు, నంద రాజు, బొట్ల రవి, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్ రాజిరెడ్డి, మెరుగు లక్ష్మి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, దబ్బేట్ అనిల్, గజ్జి రవీందర్, మటికే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి డిసెంబర్5 మేజర్ న్యూస్(సూర్య): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ దేవదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభిం చారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ.1.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎంజీఎం లో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ప్రారంభించారు.స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మేయర్ కలెక్టర్ల కమిషనర్,డి ఎఫ్ ఓ లతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ,వ్యాపార, విద్య





రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లకు క్యాంటీన్లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు.మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చెన్నారావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టి ఎల్ ఎఫ్ లకు మంత్రి కొండా సురేఖ,మేయర్,కలెక్టర్, కమిషనర్ లతో కలసి ట్రోఫీ బహుకరించి వారిని సన్మానించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ డివిజన్లో స్మార్ట్ సిటీ పథకం క్రింద 28 లక్షల 78 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను,27 వ డివిజన్ లో 46 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ను ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ నిధులతో 19 వ డివిజన్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు,మురుగు కాలువలను,18 వ డివిజన్ లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు మురుగు కాలువలు,అబ్బనీ కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజెఎం ఆసుపత్రికు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని అన్నారు.ఇటీవల రాష్ట్ర ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎం ను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు.ఎంజీఎం లో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు,ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు.ఓ పి షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతో పాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు.ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి



మెరుగైన వైద్య సేవలు అందింస్తామని అన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ,పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సి ఎస్ ఆర్, తదితర నిధుల ద్వారా మరింత సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశి కుమార్,ఆర్ ఎంఓలు మురళి,శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరుస దొంగతనాల కేసును చేదించిన కాటారం పోలీసులు

**ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు**

**20 లక్షల బంగారు, వెండి ఆభరణాలు,**

**ఒక టీవీ,ఫోన్ ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**సీసీ ఫుటేజ్ ఆధారంగానే దొంగలను పట్టుకున్నాం**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**

**కేసులు చేదించిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 05 మేజర్ న్యూస్: వరుస దొంగతనాల కేసులను కాటారం పోలీసులు ఛేదించారు. ఇందులో భాగంగా కాటారం ప్రాంతంలో వరుస దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తెలిపారు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్పీ వెల్లడించారు. అరెస్ట్ అయిన ముగ్గురిలో మొదటి నిందితునిగా మంచిర్యాల జిల్లా గాంధీనగర్ కు చెందిన తాటికొండ స్వామి శరణ్ మున్న, రెండవ నిందితునిగా ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని కి చెందిన కురసేనగా ఈశ్వర్, మూడో నిందితునిగా మహారాష్ట్ర గడ్చిరోలి సిరోంచకు చెందిన పనెం రాజేష్ ప్రస్తుతం మంచిర్యాల జిల్లా



రాజీవ్ నగర్ లో ఉంటున్నట్లు ఎస్పీ తెలిపారు వీరి వద్ద నుండి సుమారు 20 లక్షల విలువైన బంగారు వెండి అభరణాలతో పాటు ఆరు ద్విచక్ర వాహనాలు ఎల్ఈడి టీవీ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో 27 అక్టోబర్ 2024 న రాత్రి సమయంలో దొంగతనం జరగగా, బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి సీఐ నాగార్జున రావు ఎస్ఐ మ్యాక



అభినవ్ ల ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, గంగారం ఎక్స్ రోడ్ వద్ద దొరికిన సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందని ఎస్పీ వివరించారు. నిందితులు మహారాష్ట్రలోని చంద్రాపూర్ సమీపంలోని రాజురా గ్రామం, గణపురం మండలంలోని చెల్పూర్, కొయ్యూరు , హన్మకొండ సుబేదారి, మంథనిలోని గుంజమడుగు, పసరా, కాటారం, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగతనాలకు పాల్పడి, బంగారు, వెండి ఆభరణాలను మోటర్ సైకిల్ల ను రాత్రి పూట దొంగిలించేవారని ఎస్పీ తెలిపారు దొంగిలించిన సొత్తును అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. కాటారం మండలం శంకరంపల్లి లో దొంగతనం చేసిన సొత్తును, చోరీ చేసిన రెండు బైక్ లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పసరా లో దొంగిలించిన సొత్తు, బైక్ లు అమ్మడానికి వెళుతుండగా కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్ఐ మ్యాక అభినవ్, సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పై ముగ్గురు నిందితులు పట్టుబడ్డారని. వీరిని విచారించగా వారు



ఇంతకు ముందు చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారని మహారాష్ట్ర రాష్ట్రంలో రాజుర లో హోండా షైన్ బైక్ చెల్పూర్ లో యమహా బైక్ , కొయ్యూర్ గ్రామం లో హీరో గ్లామర్ బైక్, హనుమకొండ అదాలత్ వద్ద డి మార్ట్ ఎదురుగా షాప్ ముందు పార్క్ చేసిన కొత్త స్ప్లెండర్ బైక్, మంథనిలో గుంజపడుగు గ్రామంలో ఇంటి ముందు ఉన్న పల్సర్ బైక్ ను, కాటారం మండలం శంకరం పల్లి లో దొంగిలించిన ఎల్ఈడి టీవీ ని ఒకదాని వెనుక ఒకటి దొంగలించి మంచిర్యాలలోని నిందితుడైన స్వామి చరణ్ ఇంటి వద్ద దాచి పెట్టగా, కాటారా పోలీసులు, పైన తెలిపిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని. పై నిందితులపై గతంలో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నేరాలనియంత్రంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు.

**కేసులు చేదించిన పోలీసు అధికారులకు ఎస్పీ అభినందనలు**

ఈ కేసుల చేధనలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సిఐ నాగార్జున రావు, సిసిఎస్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అభినవ్, అడివి ముత్తారం ఎస్ఐ మహేందర్, క్లూస్ టీం ఇన్ స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శ్రీను, లక్ష్మిరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి హోంగార్డు రాజయ్య ఐటీ కోర్ వేణు, హోంగార్డు రాజయ్యలను ఎస్పి అభిందించి, నగదు రివార్డ్ అందించారు.

## ఎస్సీ వర్గీకరణ ఆపే దమ్ము ఎవరికి లేదు

## ఏది ఏమైనా ఎస్సీ వర్గీకరణ సాధించుకుని తీరుతాం



మల్హార్, 5 మేజర్ న్యూస్ సూర్య: మలహర్రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో కేసారపు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులపై సమావేశం పెట్టుకోవడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం ఎస్సీ వర్గీకరణ జరుగు తేనే ఎస్సీ లలో ఉన్న అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుం దని, మాదిగల మహాత్ముడు మాదిగల ఆత్మగౌరవం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ కొన్ని వ్యతిరేక శక్తులు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందని, మనువాద స్ఫూర్తితో మాట్లాడుతున్న గడ్డం వివేక్ ఆయన రాజకీయ స్వలాభాల కోసం మంత్రి పదవి కోసం అమాయకమైన మాలలను రెచ్చగొట్టడం అనేది వారిది సరైన పద్ధతి కాదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఈ భారత సమాజం ద్రోహులుగానే చూస్తుందని గుర్తు చేస్తూ... మందకృష్ణ మాదిగ అన్న నువిమర్శిస్తే మాదిగ మాదిగ ఉపకు లాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకోరని ఈ సంద ర్భంగా తెగేసి చెప్పారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ సీనియర్ నాయకులు కేసారపు చంద్రయ్య ,పులిగంటి నరసయ్య ఎమ్మార్పీఎస్ మలహర్రావు మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు అరుణ్ ఇందారపు కుమార్ తుంగపల్లి సాత్విక్ శ్రీను రఘువరన్ కొలుగూరి సందీప్ కేసారపు అరుణ్ ఇందారపు చరణ్ బూడిద సుదర్శన్ ఇందారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకోతకు గురికాకుండా వాలు సేద్యం చేపట్టాలి

**జీరో టిల్లెజ్ పద్ధతిలో పంటలు సాగు చేయాలి**

**గీసుగొండ లో ప్రపంచ మృత్తిక దినోత్సవం**

**మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు**

గీసుగొండ డిసెంబర్5 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ నేల కోతకు గురికాకుండా చూసుకోవాలని,నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు అన్నారు.గురువారం మండలంలోని అన్ని రైతువేదికల్లో ప్రపంచం మృత్తిక దినోత్సవం 2024 నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా భూసారం ఎందుకు,ఎలా పరిరక్షించుకోవాలో రైతులకు వారి వ్యవసాయ క్షేత్రాలలో వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం మృత్తిక దినోత్సవం 2014 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమం ప్రారం భించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మానవాళిపై ఉందని, అందుకోసం ప్రతి ఒక్కరూ నేల కోతకు గురికాకుండా చూసుకోవాలని అన్నారు. మనకు ఉపయోగపడే ఒక ఇంచు నేల తయారు కావడానికి వెయ్యి సంవత్సరాల కాలం పడుతుందని,మనం నిర్లక్ష్యంగా భూమితో వ్యవహరిస్తే అది కోత గురవడానికి ఎక్కువ సమయం



పట్టదని అన్నారు. నేలకోతకు గురికాకుండా వాలు సేద్యం చేయాలని, నిరం తరం పచ్చదనం ఉండేటట్టుగా పంటల సాగు సరళని మార్చుకోవాలని, జీరో టిల్లెజ్ పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. మొగిలిచర్ల క్లస్టర్ లో వ్యవసాయ అధికారి తో పాటు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, ఎలుకుర్తిలో ఏఈఓ స్మిత, గీసుకొండ ఏఈఓ రజిని, విశ్వనాధపురం లో ఏఈఓ అఖిల, ధర్మారంలో ఏఈఓ కావ్య ఈ కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.

## ఇండ్ల కోసం ఐటీడీఏలకు నిధులు కేటాయించడం హర్షణీయం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్**

ములుగు రూరల్, డిసెంబర్ 5 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకోసం ఇండ్ల నిర్మాణానికి ఐటీడీఏలకు నిదులు కేటాయించడం హర్షణీయమని, అందుకు ప్రభుత్వానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ములుగులోని జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి సీతక్క కృషి వల్ల సీఎం రేవంత్ టెడ్డి తీసుకున్న నిర్ణయంతో ములుగు జిల్లా ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఐటీడీఏ లకు ప్రత్యేక



నిధులు కేటాయించారని కొనియాడారు. మంత్రి సీతక్క కృషితో మల్లంపల్లి మండలం, బస్ డిపో మంజూరు చేశారని, రాబోవు రోజుల్లో ములుగును మున్సిపాలిటీగా ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందేలా

# ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

### త్వరలోనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, డిసెంబర్ 5, ( సూర్య న్యూస్ ) : అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన హామీలను బాధ్యతతో నిర్వర్తిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజా విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందా పూర్, పెద్దకోడపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజు పల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి గ్రామాలతోపాటు మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తదితరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని ఉద్దేశంతో పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కేవలం 7800 టీచర్ల కొలువులు ఇస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 11,062 ఉపాధ్యాయుల పోస్టులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ తెచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని కి దక్కుతుందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, 7090 కి పైగా మెడికల్ ఉద్యోగాలు, 8300 కి పైగా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా పాలనలో త్వరలోనే అందజేస్తామని అన్నారు. ప్రజా విజయోత్సవాల సందర్భంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధిని నెమరు వేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. త్వరలోనే ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు ఇస్తామని తెలిపారు. తాము ప్రజాసేవకులమని, నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా రైతులకు ఉచిత మినుముల బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణీంద్ర, వ్యవసాయ అధికారి గంగా జమున, పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఫోర్ రంజిత్ కుమార్, నాయకులు రగోత్తమ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, బాసాని శాంతా రవి, చిందం రవి,రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, సామల మధుసూదన్,,మారేపల్లి రాజు, వలి హైదర్, రాజేందర్, నిమ్మల మహేందర్, వైనాల కుమారస్వామి, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.






### చిన్నారుల మేధాశక్తిని పెంపొందించడానికిప్రీ స్కూల్ కిట్ ఉపయోగపడుతుంది

### ఎమ్మెల్యే భూక్యమురళినాయక్

నెల్లికుదురుడిసెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పాలన విజయవంతంగాఏడాది గడిచిన సందర్భంగా జరిపే ప్రజా పాలనపాలనలో భాగంగా చిన్నారుల మేధాశక్తిని పెంపొందించడానికి ప్రీ స్కూల్ కిట్ సహకరిస్తుందనిఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి నాలుగవ సెంటర్లో ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగాచిన్నారులకు యూనిఫాములను,ప్రీ స్కూల్ కిట్ ను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులచదువు ఆరంభానికి అంగన్వాడి కేంద్రాలే పునాదులని,అంగన్వాడి కేంద్రాలలోవిద్యార్థులకు కావలసినవిజ్ఞానం మెరుగవుతుందని, పౌష్టికరమైన ఆహారం అందుతుందనిఅన్నారు.ప్రభుత్వం నుండి చిన్నారులకు అందించే పౌష్కరమైన ఆహారంసవ్యంగా వారికి అందేలా చూసుకోవడం అంగన్వాడి టీచర్ల బాధ్యత అని అన్నారు.చిన్నారులఆలోచన విధానం, విజ్ఞానం మెరుగు అవడానికిప్రభుత్వంఅందించిన కిట్టుచాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోతహసిల్దార్ కే రాజు, ఎంపీ ఓ పద్మ,ఏ సి డి పి ఓవిజయలక్ష్మి,సూపర్వైజర్లు మల్లీశ్వరి, నాగమణి, అంగన్వాడి టీచర్లు విజయ,పద్మ, మాధవి, పద్మ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ పై భగ్గుమన్న కమలాపూర్

### తెలంగాణలో నియంత పాలన నడుస్తోంది

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హరీష్ రావు ను వెంటనే విడుదల చేయాలి

### పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రావు

కమలాపూర్ డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుతో కమలాపూర్ ఒక్కసారిగా భగ్గుమంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు జగదీశ్ రెడ్డిలతోపాటు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పాలన నడుస్తుందని అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందంటూ పిటిషన్ ఇవ్వడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా తిరిగి ఆయన పైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలైన కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను అరెస్టు చేసి ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ప్రజలంతా గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పక్కకు పెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మాజీ సర్పంచ్ సమ్మయ్య, గోపాలపూర్ మాజీ సర్పంచ్ లడే గోపాల్ రావు, సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్, మురళి,పుల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారకూడదు



### ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

కమలాపూర్ డిసెంబర్ 05 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారకూడదని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య అన్నారు. గురువారం కమలాపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించారు. ఆసుపత్రిలోని ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులకు వద్దకు వెళ్లి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అధిక సంఖ్యలో అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి నా నుండి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఆసుపత్రికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కమలాపూర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటున్నారు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి. శ్రీనివాస్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ వైద్య సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రైస్ మిల్లును సందర్శించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మరిపెల్లిగూడెం లోని రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం సందర్శించారు. రైస్ మిల్లులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన సన్న, దొడ్డు రకం ధాన్యం మిల్లుకు రాగా వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ధాన్యం పడుతుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులుతదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

### సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే,కలెక్టర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్5 మేజర్ న్యూస్(సూర్య): వలంగల్ జిల్లా కు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు డిసెంబర్ 7 వస్తున్న సందర్భంగా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి డిసెంబర్7 శనివారం పరిశ్రమలు మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా సందర్శన లో భాగంగా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7 శనివారం సంగెం, గీసుకొండ మండలాలలో పరిశ్రమలు మరియు ఐటి శాఖ మంత్రి పర్యటనను విజయవంతం చేయుటకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ సందర్శన నిమిత్తం పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లాను సందర్శించనున్నందున ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించుటకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయవలసిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడమైనది.ఈ సమీక్ష సమావేశంలో జులై 7 శనివారం ఉదయం 10 గంటలకి గొర్రేకుంట లో నిర్మించిన బ్రాహ్మణ భవనం మంత్రి చే ప్రారంభోత్సవం కార్యక్రమం జరుగుతుందని అన్నారు.అనంతరం కాకతీయ టెక్స్టైల్ పార్క్ పరిశీలించి అందుకు సంబంధిత ఏర్పాట్ల పై రివ్యూ మీటింగ్ ఏర్పాట్ల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పరిసరాలలో ఉన్నటువంటి ఐటీ కంపెనీలను సందర్శించి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను అలాట్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈ ఈ జితేందర్ రెడ్డి,గీసుకొండ,సంగెం తాసిల్దార్లు రియాజుద్దీన్,రాజ్ కుమార్, ల్యాండ్ సర్వే ఇది భోజరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# బీసీ కులాల ఐక్యతకు కలిసి రావాలంటూ ర్యాలీ

**గ్రామ దేవతకు పూజలు నిర్వహించిన బీసీ కుల నాయకుల పెద్దలు**

**బిసి కుల సంఘ పెద్దమనుషులు ఐక్యతతో సత్తా చాటాలి**

**ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్**

రేగొండ,డిసెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య) : గ్రామాల్లోని వివిధ బిసి కులాల నాయకుల పెద్దమనుషులతోనే ఐక్యత చాటి రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్ సాధిస్తే బీసీల రాజ్యం కల సహకారం అవుతుందని ఉమ్మడి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.రేగొండ మండలంలోని దుంపిల్లపల్లె గ్రామంలో గురువారం భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఐక్యత కార్యక్రమంలో అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మెరుగు విజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముందుగా బొడ్రాయికి కుల సంఘాల అధ్యక్షులతో కొబ్బరికాయ కొట్టి బీసీ హక్కులు ఐక్యత రాజ్యాధికారం కోసం శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం కుల సంఘ పెద్ద మనుషులతో చర్చించి గ్రామంలో ర్యాలీగా





ఐక్యత చాటుతూ ముందుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మెరుగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కుల సంఘాల పెద్దమనుషులతోనే గ్రామంలో చైతన్యం రావాలని అధ్యక్షులతో బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టించి ముందుకెళ్లడం జరిగిందని అందుకు అన్ని కుల సంఘాల నాయకులు పార్టీలకతీతంగా బీసీ ఐక్యత సాధించేందుకు ముందుకు రావాలని వారు కోరారు. బిసి కుల సంఘాల గ్రామాల ఐక్యతతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అయినా కాంగ్రెస్ పార్టీ బీసీ కమిషన్ వేసిందని అది చెల్లదంటే బీసీ డెడికేషన్ కమిషన్ వేసిందన్నారు. కాబట్టి బీసీల ఐక్యత అనేది పార్టీలు గుర్తించినదే కాబట్టి బీసీల మనమైన మన అన్ని కులాల వారందరూ సమయతమై జనరల్ స్థానంలో బీసీలను గెలిపించుకొని సత్తా చాటాలని బుట్టి శ్యామ్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు,జిల్లా కార్యదర్శి బొల్లం వెంకటేశ్వర్లు, ఎస్సీ ,ఎస్టీ,బీసీ నాయకురాలు ఇమ్మడి ప్రసన్న, ముదిరాజ్ కుల పెద్దమనిషి బండి జంపయ్య, యాదవ కుల పెద్దమనిషి బాబు కుమార్,గౌడ కుల పెద్దమనిషి తిరుపతి, స్వర్ణకారుల పెద్దమనిషి చారి, నాయి బ్రాహ్మణి కుల పెద్దమనిషి చెన్న రాజు, రజక సంఘం గొల్లపల్లి రమేష్,భద్రయ్య ,తదితర బీసీ కులాల సంఘం నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.2

# మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్




వెంకటాపురం నూగూరు డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ జడ్పీఎస్ఎస్ వెంకటాపురం పాఠశాల యందు నిర్వహించుట జరిగినది .ఈ టాలెంట్ టి ఈ ఎస్ టి కు జడ్పీఎస్ఎస్ వెంకటాపురం, ఆలుబాక చిరుతపల్లి.1, చిరుతపల్లి ట2, లక్ష్మీనగరం, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు హాజరైనారు. ఉదయం 11 గంటలకి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ జీవీ వి సత్యనారాయణ మరియు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రథమ స్థానాలు సిహెచ్ లక్ష్మి ప్రసన్న టి .రోహిత్ , ద్వితీయ స్థానాలు పి లక్ష్మి వసుధ , వి వర్షిని లక్ష్మి ప్రసన్న విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగింది .వీరు ఏడో తారీఖు రోజు జిల్లా స్థాయిలో జరిగే గణిత టాలెంట్ టెస్ట్ కు మండల స్థాయి నుంచి హాజరు అగుట జరుగును .ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, సుజాత , రామ్ కోటి,వెంకటేష్ , భాను ప్రకాష్ ,బి సరోజినీ, సునీత షర్మిల, వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా ఓరుగంటి శ్రీకాంత్



నర్సింహులపేటడిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్. మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి శ్రీకాంత్. కౌసల్యదేవుపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీకాంత్ ఓపెన్ క్యాటగిరిలో 72 ఓట్లతో గెలుపొందడంతో ఓరు గంటి శ్రీ కాంత్ కు మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియ జేస్తూ వచ్చే కాలంలో పెద్ద పెద్ద పదవులు అధిరోహించి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ గెలుపుకు సహకరించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్



నర్సింహుల పేట డిసెంబర్ 5 సూర్యా మేజర్ న్యూస్: అక్రమంగా అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్,ట్రెంచ్ లను పూడ్చి అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు తహసిల్దార్ నాగరాజు. బుధవారం రాత్రి మండలంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ మరియు పోలీసులు సిబ్బంది పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ట్రెంచ్ లను ధ్వసం చేసిన అక్రమంగా ఇసుక రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీడీఏ పరిధిలో సీఆర్టీ జనరల్ విధానాన్ని రద్దు చేయాలి

### తుడుందెబ్బ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలం నగేష్



కన్నాయిగూడెం, డిసెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య ): గురువారం రోజున కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ )ఆదివాసీ విద్యార్థి యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మరియు ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కన్నాయిగూడెంలో తుడుందెబ్బ మండల కమిటీ విలేకరుల సమావేశంలో తుడుందెబ్బ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలం నగేష్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి మరియు భారత రాజ్యాంగం, ఆదివాసీలకు కల్పించిన 5వ షెడ్యూల్ భూభాగంలోని ఆదివాసీల అధికారాలు మరియు ఆదివాసుల చట్టాలు జీఓ లు కంటికి కనిపిస్తలేవా ఆదివాసులకు వచ్చే ఉద్యోగాలను పక్క దారి పట్టించే కుట్రలు చేస్తున్నా అధికారులకు చట్టపరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. అధికార అహంకారంతో ఐటీడీఏ ఏటూరు నాగారం గిరిజన సంక్షేమశాఖ  సీఆర్టీ ఉద్యోగుల జనరల్ నోటిఫికేషన్ ప్రకటనను వెనుకకు తీసుకుని 5వ షెడ్యూల్ భూభాగానికి లోబడి ఆదివాసీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివాసీ సీఆర్టీ వ్యాయామ విద్య ఉద్యోగుల కోసం నూతన నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ యాస, భాష, మా సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తూ మా ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన సాధారణ విద్యను మరియు వ్యాయామ విద్యతో ఆరోగ్యం, క్రీడలతో మెరుగైన ప్రతిభను చాటే విధంగా చర్యలు తీదుకోవాలని డిమాండ్ చేస్తూ సీఆర్టీ వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులతో పాటు సీఆర్టీ వ్యాయామ విద్య ఉపాధ్యాయ విద్య ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీ డ్రాయింగ్ టీచర్లు, పోస్టులను కలుపుకుని ఆదివాసీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక నూతన సీఆర్టీ నోటిఫికేషన్ ప్రకటన ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం లను భర్తీ చేయాలని అన్నారు. ఆదివాసీ నిరుద్యోగుల సమస్యలు తీవ్రతరంగా ఉందిని . ప్రతి గ్రామాలలో బీడీలు, పీజీలు, ఎంఈడీలు, పీహెచ్డీలు చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారని ఐటీడీఏ ద్వారా ఏ కొత్త నోటిఫికేషన్ వచ్చిన కూడా జీఓ 57ద్వారానే ఆదివాసీల ఉద్యోగాలు భర్తీ చేయాలనీ లేని యెడల నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల ముందు గ్రామపంచాయతి ముందు ధర్నా కార్యక్రమాలు విడుతల వారీగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మరియు తుడుందెబ్బ, మహిళా సంఘం, రైతు సంఘం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు పాపారావు, తుడుందెబ్బ నాయకులు జంపయ్య, నాగబాబు,చిరంజీవి, సతీష్,, మోరళి, కుమార్, శ్రీధర్,ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన యూత్ జనరల్ సెక్రెటరీ



గీసుగొండ(సంగెం)డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామానికి చెందిన కందికొండ సన్నీ మండల యూత్ జనరల్ సెక్రటరీ గా ఎన్నిక కాగా పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చిట్టెం సాయి కృష్ణ



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా  చిట్టెం సాయి కృష్ణ ఎన్నికైన  సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మండల యూత్ అధ్యక్షుని  సాయి కృష్ణ ను పోటీపడిన గార్లపాటి క్రాంతి కుమార్ కు శాలువా తో సత్కరించారు. పలు వురు నాయకులు ,కార్యకర్తలు, హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మన ములుగు జిల్లా లో నీ ఏటూర్ నాగారం బస్ డిపో శాంక్షన్ అయినందువల్ల ఏజెన్సీ మండలాల్లో ప్రజలకు రవాణా సౌకర్యం బాగుంటుం దని ఈ డిపో మంజూరీ వలన అంతర్రాష్ట్ర రవాణా మరింత మెరుగుపడుతుందని వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయ కులు ఆశాభావం వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారుకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, కాంగ్రెస్ నాయకులు బాల సాని వేణు, కొండపర్తి సీతాదేవి గార్లపాటి రవి  రమేష్ మురళి, మద్దుకూరి ప్రసాద్,మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాటారం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా జిల్లెల ఓదెలు యాదవ్



కాటారం, డిసెంబర్ 05, మేజర్ సూర్య న్యూస్: గత నెలలో జరి గిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు నిన్న వెలువడగా ఇందులో కాటారం మండల ఉపా. ధ్యక్షులుగా గంగారం గ్రామానికి చెందిన జిల్లెల్ల ఓదెలు యాదవ్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ట్లు తెలిపారు...ఇందులో భాగంగా ఓదెలు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ కి మంచి పేరు తీసుకొచ్చే విధంగా నడుచుకుంటానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎంతగానో సహకరించిన యువతీ యువకులకు మిత్రులకు శ్రేయోబిలాషులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు  ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గంగారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు యాదవ్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఉన్నత స్థానాల్లో ఉండాలని  మండలానికి పేరు ప్రతిష్ట తీసుకురావాలని కోరారు.

## రైతులకు ప్రపంచ మృత్తిక దినోత్సవ అవగాహన సదస్సు

### ఏవో వినయ్ కుమార్



నర్సింహులపేట డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్: రైతులకు ప్రపంచ మృత్తిక దినోత్సవ అవగాహన సదస్సు, ఏవో వినయ్ కుమార్. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో మాట్లాడుతూ  భూమి ఆరోగ్యం, మట్టిలో సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, సేంద్రీయ ఎరువుల వినియోగం మరియు పచ్చి రొట్టె ఎరువులు ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. విష్ణు, టి. శరత్ చంద్ర మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

### యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



పర్వతగిరి (డిసెంబర్ 5 )సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు ఇటీవల ఆలిండియా యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఆన్లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు పరోక్షకంగా ప్రత్యేకంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యా ని కలిసిన

# ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

**జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని వినతిపత్రం అందజేత**

**స్వచ్ఛందంగా పని చేస్తున్న వారిని గెస్ట్ లెక్చరర్స్ గా కొనసాగించాలి**

**త్వరలోనే అధ్యాపకులను నియమిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య**



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలం లోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోధనా అధ్యాపకులు లేక మారుమూల ఏజెన్సీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. బోధనా ధ్యాపకులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని హైదరాబాద్ లోని తన కార్యాలయం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మీడియా కు తెలిపారు. దేశానికీ స్వాతంత్రం వచ్చిన సుమారు 75 ఏళ్ల తర్వాత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కానీ కళాశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు బోధించే వారు లేక నష్ట పోతున్నట్లు ఆయన కృష్ణ ఆదిత్యకు వివరించారు. నిరక్ష్య రాస్యత అధికంగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతం లో పాఠశాల విద్యతో పాటు, కళాశాల విద్యను ను కూడా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలకు నూతన భవనం కూడా మంజూరు చేయాలని మెమో రాండం లో పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల యొక్క అదనపు గదుల్లో కళాశాల నడుపుతున్నారని అన్నారు. నాలుగు గ్రూప్ ల విద్యార్థులను ఒకే రూమ్ లో కూర్చో పెట్టడం తో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు.ఏజెన్సీ మండలాల్లో ఉన్న జూనియర్ కళాశాలలను బాగు చేయాలని, వసతులు కల్పించాలని వినతిపత్రం లో కోరినట్లు తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతం లోని పాఠశాల, కళాశాల విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కృష్ణ ఆదిత్యను కోరినట్లు వివరించారు. నూతన కళాశాల లో వందమంది విద్యార్థులు బోధించే అధ్యాపకులు లేక నష్ట పోతుంటే అర్హత, అనుభవం కలిగిన స్థానికులు స్వచ్ఛందంగా విద్యార్థులకు బోధించినట్లు కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకెళ్లారు . వారి సేవా భావాన్ని గుర్తించి వారినే కళాశాలలో అతిధి అధ్యాపకులుగా నియమిస్తే వారికి న్యాయం జరుగుతుందని కృష్ణ ఆదిత్య ని, ప్రాంతీయ సంయుక్త డైక్టర్(ఆర్ జె డి )జయ సుధ ని ప్రత్యేకంగా కోరినట్లు తెలియ పర్చారు. అధ్యాపకులు లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం తో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు త్వరలోనే బోధన బోధనేతర సిబ్బందిని నియమిస్తామని, నూతన భవనం కూడా మంజూరు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య హామీ ఇచ్చారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అధ్యాపకుల కొరత లేకుండా చూస్తామన్నారు. వసతుల కల్పన కూడా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత కళాశాల విద్యను పటిష్టం చేసి బలోపేతం చేస్తామని తెలిపినట్లు నర్సింహా మూర్తి మీడియా కు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పులిశ ప్రేమ్ కుమార్, బాసని రమేష్, కోటేష్,పూనెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరం




పర్వతగిరి (డిసెంబర్ 5 )సూర్య న్యూస్ : పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్ భారత రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం పర్వతగిరి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో భారత రాజ్యాంగం దాని విశిష్టత దేశ పరిరక్షణలో రాజ్యాంగం యొక్క పాత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించబోవు మీటింగ్ లో నగదు బహుమతి తో పాటు మెమంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యాంగం పట్ల అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భిక్షపతి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు మడత భాస్కర్,



అంబేద్కర్ సంఘం నాయకులు జిల్ల ధర్మయ్య, బొట్ల భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బస్తాలలో తెచ్చిన పత్తిని సిసిఐ విధిగా కొనుగోలు చేయాలి

**తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్**



గీసుగొండ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య); రైతులు గన్ని సంచుల్లో తెచ్చిన పత్తిని సిసిఐ విధిగా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్రం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి పత్తి రైతుల అమ్మకపు సమస్య పై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ అధికారులు పత్తికి మద్దతు ధర కింటాకు 7,521 ప్రకటించి కొనుగోలు చేస్తున్నారని, సిసిఐ లూజు పత్తిగా తీసుకొస్తేనే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు వ్యవసాయ మార్కెట్ కు ఆనవాయితీ ప్రకారంగా గన్ని సంచులలోనే పత్తిని తీసుకొస్తున్నారని,ఇట్టి పత్తిని కొనుగోలు చేయమని సిసిఐ అధికారులు చేతులెత్తేయడం వలన రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు పంటను అమ్ముకోవడంతో క్వింటాల్ కి వెయ్యి రూపాయల నుండి 2వేల వరకు నష్టపోతున్నారని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో తీసుకొచ్చిన పత్తి బస్తాలను కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.రైతులు లూజు పత్తిని జిన్నింగ్ మిల్లు యజమానులకు అమ్ముచూపగా కొంత దిగుమతి చేసినాక బాగా లేదని పేరుతో పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని,దీనివలన రైతులు మోసపోతున్నారని, ఇలాంటికట్టడి చేయాలని అన్నారు.ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు నేరుగా రైతులు తీసుకురావడం వలన రైతులు పంటకు ఎక్కువ ధర అన్న వ్యాపారస్తులకు,సిసిఐ కి అమ్ముకునే విధంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషనర్ చైర్మన్ కోదండరాం రెడ్డికి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరపున వినతి పత్రం ద్వార తెలిపినట్లు పేర్కొన్నారు.

# ఆన్ లైన్ లావాదేవిలపై జాగ్రత్త వహించాలి

### ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన

### సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి




గీసుగొండ డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) : ఆన్ లైన్ లావాదేవిలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి అన్నారు. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ గీసుగొండ యూనియన్ బ్యాంక్ ఆర్. డి. ఓ. రమ్య,లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్స్డ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి.,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి – ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్.ఇ.ఎఫ్.టి, ఆర్.టి.జి.ఎస్, ఐ. ఎం.పి.ఎస్, బి.బి.పి.ఎస్, ఎన్.ఇ.టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. గౌస్, సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారు లందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని,డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో,దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫీల్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు సి. ఎ.లు ప్రేమలత, భవాని, చైతన్య, నిర్మల, అపర్ణ, మాదవి మరియు రైతు క్లబ్ సభ్యులు మోహన్ రెడ్డి, హరిచందర్, కమలాకర్, చెన్నయ్య సంస్థ ఫీల్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భాగీర్తిపేట, దుంపిల్లపల్లిలో వరిధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



### దళారులను నమ్మి మోసపోకుండా

### ఐకెపి సేవలను వినియోగించుకోవాలి

### జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూపాక కిష్టయ్య

రేగొండ, డిసెంబర్ 05(మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలం లోని భాగీర్తిపేట, దుంపిల్లపల్లి లోని ఐకేపీ కేంద్రాన్ని గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.కేంద్రం యజమానులు ఏలాంటి పరిస్థితుల్లోనైనా రైతులకు ఇబ్బంది కలిగినట్లు వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,మండల నాయకులు పున్నం రవి, గడ్డం వెంకటస్వామి, ఎండి సాబీర్ అలీ, పెండేలా ఉపేందర్, ఓదెలమల్లు, నీరటి భద్రయ్య, మల్లయ్య, శ్రీనివాసరావు గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సంతోష్, మాటూరి తిరుపతి,ఆకుతోట రంజిత్, తోట రాజేందర్,బొక్క కిరణ్, ఐకెపి సిసి మహేందర్, విఓఎ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకంతో

## మహిళలకు కోట్ల రూపాయల ఆదా

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 5 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి వరంగల్ -2 డిపో మేనేజర్ జోష్ణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా 3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరోవతో ఏటూర్ నాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రంలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమాత ను కాపాడుకుందాం

### -మండల వ్యవసాయ అధికారి వెంకన్న

### -ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం



కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): భూమాతను కాపాడుకుందాం...అని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న అన్నారు.మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మృతిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ రైతువేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ... నేల కలుషితం కాకుండా భావి తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన అందరి బాధ్యత అన్నారు.నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలని,విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందని,ఫలితంగా నేల కాలుష్యం, నీరు కాలుష్యం,గాలి కాలుష్యం, వాతావరణ కాలుష్యం అవుతుందని,తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయని తెలిపారు. నల్ల,ఎర్ర,ఇసుక నేలల్లోనే అనేక రకాలు ఉన్నాయ న్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన మండలంలో అక్కడక్కడ చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా, సేంద్రియ సాగుపద్ధతులైన, పశువుల పెంట వాడకం,జీలుగ జనము, పచ్చి రొట్టె ఎరువులు వర్మీ కంపోస్ట్, చెరువు మట్టిని విరివిగా వాడి సాగులోకి తీసుకురావచ్చని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు.మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ, జానుము,పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. మన నేలల్లో సూక్ష్మ పోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు.వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుందని, సారవంత మైన కర్బన పదర్థాలు కొట్టుక పోకుండా ఉంటుందని ఏవో వెంకన్న తెలిపారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు.దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుంద న్నారు. 60 శాతం బోరు బావులు చాలా లోతు నుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగు బడులు తగ్గుతున్నా యన్నారు.నేలపై మంచి మార్పు అయినా,చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించా ల్సిన బాధ్యత మన రైతు సోదరుల మీద, మన అందిరి మీద ఉందని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు.

## యువజన కాంగ్రెస్ కేసముద్రం మండల అధ్యక్షుడిగా

## గొల్లపల్లి మహేందర్ గౌడ్



కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య): యువజన కాంగ్రెస్ కేసముద్రం మండల అధ్యక్షునిగా గొల్లపల్లి మహేందర్ గౌడ్ ఎన్నికయ్యారు.యువజన కాంగ్రెస్ ఎన్నికలను సెప్టెంబర్ నెలలో నిర్వహించగా బుధవారం సాయంత్రం ఫలితాలను ప్రకటించగా మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్ గౌడ్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించారు.ఈ సందర్భం గా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ..మండలం లో ఉన్న యువకుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి మండలంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుల సహకారంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన పెద్దలు డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తోపాటు తనకు సహకరించిన మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ డిపోలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు







### ముఖ్య అతిధిగా హాజరైన

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్,డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు టీజీఎస్ ఆర్టిసీ సంస్థ వీసీ అండ్ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మహబూబాబాద్ డిపో ఆవరణలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగస్తుల కృషిని మహాలక్ష్మి పదకాన్ని విజయవంతం చేస్తున్నందుకు గాను అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మహిళా కండక్టర్ వి.ఉమ ని శాలువాతో సత్కరించారు. ది: 09/12/2023, న మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ఆర్టీసీ మహబూబాబాద్ డిపోని లాభాల బాటలోకి అనగా 2022-23 ఆర్ధిక సంవత్సరంలో 80 లక్షల నష్టాల్లో ఉన్న డిపో, 2023-24 ఆర్ధిక సంవత్సరంలో 2 కోట్ల 87 లక్షల రూపాయల లాభంలోకి తీసుకురావడం జరిగిందని, గతంలో తక్కువగా ఆక్యుమెంట్స్ రేషియోతో నడుస్తున్న సర్వీస్ లు కూడా మహాలక్ష్మి పథకం ద్వారా 100% ఆక్యుపెన్సీ రేషియో కంటే ఎక్కువగా నడుస్తున్నాయని ఆయన కొనియాడారు. మహాలక్ష్మి పథకం ప్రాంభించినప్పటి నుండి మహబూబాబాద్ డిపో ఎక్స్ప్రెస్ మరియు పల్లె వెలుగు బస్సులలో 77 లక్షల మంది మహిళా ప్రయాణికులు, బాలికలు, ట్రాన్సజెండర్ ప్రయాణించి 33 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా చేసుకున్నారని అన్నారు.మహబూబాబాద్ డిపో 25 కొత్త బస్సుల కొరకు రిక్వెషన్ పెట్టినామని, మహాలక్ష్మి లకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని వారితో పాటు ట్రాన్స్ జెండర్లకు కూడా ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో ఉచిత ప్రయాణం ఇస్తున్నామని చెప్పారు. ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ ఆర్టీసీ మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ముమ్ముందు ఆర్టీసీ సంస్థ ఇంకా ఎక్కువ లాభాలలోకి వెళ్తుందని ఆయన చెప్పడం జరిగింది. ఆర్టిసి మహబూబాబాద్ డిపో ఉద్యోగస్తులు కూడా ఎక్కువగా కష్టపడి మహబూబాబాద్ డిపో ని ఇంకా లాభాల్లోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం శివప్రసాద్, బుజ్జి వెంకన్న 13 వ వార్డ్ కౌన్సిలర్, పోతురాజు 14వ వార్డ్ కౌన్సిలర్, విజయ 09 వ వార్డ్ కౌన్సిలర్, బండారు వెంకన్న, ఎక్స్ జెడ్పిటిసి కేసముద్రం, అంబాటి మహేందర్ రెడ్డి డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, ఎం రామిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, లింగస్వామి కాంగ్రెస్ నాయకులు, ఖలీల్ మైనార్టీ జిల్లా నాయకులు మరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రయాణికులు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు, ఆర్టీసీ ఉద్యోగస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డోర్నకల" నేరవేరేనా???



### -ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మండలంలోనే

### నిర్మించాలని అధికార,ప్రతిపక్షనేతలు,

### ప్రజాసంఘాల డిమాండ్

డోర్నకల్ డిసెంబర్ 05: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పేరుకే నియోజకవర్గం కేంద్రం కాని అభివృద్ధిలో శూన్యంగా మారిందని మండల ప్రజలు చేర్చించుకుంటున్నారుతాజాగా డోర్నకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కావడంతో ఆ పాఠశాల నిర్మాణం మండల పరిధిలోనే జరిగితే ఇక్కడ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటుందని బహుజన సామాజిక వర్గాలకు అందని ద్రాక్షగా ఉన్న కార్పోరేట్ స్థాయి విద్యా పేద మధ్యతరగతి కుటుంబాలకు వరంగా మారుతోందని ఈ ప్రాంత ప్రజల ఆశా...అందుకు భిన్నంగా కురవి లోఅందుకు భిన్నరా కురవి మండలం అయ్యగారిపల్లి,కందికోండ గ్రామా సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఇటివలే పరిశీలించారు. ఈ సమీకృత గురుకుల భవన నిర్మాణానికి సూమారు 20ఎకరాల స్థలం అవసరం ఉంటుందనినియోజవర్గంలో అటువంటి స్థలం ఎక్కడ లభించిన అక్కడ గురుకులాల నిర్మాణానికి పూనుకుంటామన్నారు.

డోర్నకల్ లో ప్రభుత్వ స్థలం

డోర్నకల్ మండలంలోని కన్నగుండ్ల,అమ్మపాలెం,చిల్కోడు గ్రామ సరిహద్దులలో ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ వాటి నిర్మాణానికి కావలసిన సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు రెవెన్యూ అధికారులతో పాటు డిఈలను స్థల సేకరణకోసం విచారించమని ఆదేశించామన్నారు.డోర్నకల్ మండల ప్రజల కోరిక మేరకు నూతన సంస్కరణలు ఇక్కడ తీసుకొచ్చే ప్రయత్నం తప్పక చేస్తామన్నామని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ హామీ ఇచ్చారు. డోర్నకల్ మండలాన్ని గత పాలకుల్లాగా విస్మరించకుండా అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**డోర్నకల్ లోనే నిర్మించాలి**

డోర్నకల్ మండలంలోనే ఇంటిగ్రెటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం జరగాలని మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు నాయకులు,ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గురువారం ఇంటిగ్రెటెడ్ పాఠశాలను డోర్నకల్ మండలంలోనే నిర్మించాలని కోరుతూ గాంధీ సెంటర్ లో మండలం ఫోటో %చ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్లే కార్డులతో ఆందోళన నిర్వహించారు.

# గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత

### -ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి

### -మహబూబాబాద్ ఎమ్మెల్యే

### డాక్టర్ భూక్య మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5,మేజర్ న్యూస్ (సూర్య):గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.గురువారం ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, 5 కే రన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లా ఇన్చార్జి, బండి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, హాజరై జెండా ఊపి ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలి అంటే అందరూ వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ, చేయాలని, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రీడలకు క్రీడాకారులకు సంస్కృతికి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నారనీ చెప్పారు.పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో పట్టణ పుర ప్రముఖులు, వాకర్స్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రన్ లో పాల్గొన్న సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ క్రీడా కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాగుండాలి అనే ఉద్దేశంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం ముఖ్యమంత్రి చేపడుతుందని అన్నారు, గ్రామీణ పట్టణ ప్రాంత యువతి, యువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు.ఈ 5కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుడి హత్యను ఖండించిన టిపిటిఎఫ్ మండల శాఖ

### విద్యార్థుల ప్రవర్తన బాధాకరం

### విద్యార్థుల తీరును నిరసించిన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, మండల అధ్యక్షులు గుండు సురేందర్



కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):తమకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి మరణానికి ఆ విద్యార్థులే కారణం అవడం ఉపాధ్యా య లోకాన్ని దిగ్భ్రాంతికి లోను చేసిందని టి పి టి ఎఫ్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య అన్నారు.గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు డి మృతికి సంతాపాన్ని, విద్యార్థుల తీరుకు టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఉపాధ్యాయుడు ఎజాషు అహ్మద్ కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారని,బుధవారం తను పాఠాలు బోధిస్తున్న తరగతి గదికి పక్కనే ఉన్న తొమ్మిదో తరగతిలో విద్యార్థులు గొడవపడడం గమనించి అక్కడకు వెళ్లి గొడవను సద్దుమణిగేలా చేయడానికి ప్రయత్నిస్తూ గొడవ కారకులైన విద్యార్థులను గట్టిగా మందలించాడని, దీంతో కోపోద్రిక్తులైన విద్యార్థులు దానిని అవమానంగా భావించి ఆ ఉపాధ్యాయుడి పై దాడికి పాల్పడడం ,ఒక భయానక వాతావరణం సృష్టించడం తో భయాందోళనకు గురైన ఉపాధ్యాయుడు గుండె పోటుతో మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దిగ్భ్రాంతి కర సంఘటన పట్ల ప్రభుత్వాలు మేధావులు ఉపాధ్యాయు లు అందరూ ఆలోచించా లని అంతరించిపోతున్న విలువల పట్ల చర్చించాల ని ఇలాంటి దుస్సంఘట నలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అనంతరం సంఘం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే అతి స్వేచ్ఛ క్రమశిక్షణ రాహిత్యానికి దారి తీస్తుందని ,ఈ క్రమశిక్షణ రాహిత్యమే విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. గురువుల పట్ల విద్యార్థులు భయభక్తులు కలిగి ఉండాలని అప్పుడు మాత్రమే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు.విద్యార్థుల ప్రవర్తన బాగా లేని సందర్భంలో వారిని మందలిస్తే వారి తల్లిదండ్రు లు వచ్చి ఆ ఉపాధ్యాయు డిని తిట్టడం లాంటివి ఆ పిల్లల ముందే చేస్తే ఉపాధ్యాయుడు పట్ల ఆ పిల్లలకు చులకన భావం ఏర్పడి ఉపాధ్యాయుడి పట్ల భయాన్ని కోల్పోతు న్నారని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వాలు చట్టాలు అన్నీ కూడా విద్యార్థులను దండించొ ద్దని చెప్పడం, సోషల్ మీడియా లో సైతం వారు వక్రమార్గంలో పోవడానికి కారణమవుతున్నాయని అన్నారు.భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడాలి అంటే అది కేవలం ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే సాధ్యమవు తుందనే విషయాన్ని ఎవరూ మరువరాద న్నారు. విద్యార్థులను ఉత్తములు గా మార్చడం కేవలం గురువులతో మాత్రమే సాధ్యమని, వారిలో నైతిక విలువలను సామాజిక స్పృహను, సమాజం పట్ల తన బాధ్యతను గుర్తించగలి గేలా చేసే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే అని గుర్తించాలన్నారు. అలాంటి వ్యక్తిని సమాజం గౌరవించినప్పుడే దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని,ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కావని అన్నారు. తప్పులు చేస్తే శిక్షించడానికి చట్టం ఉంటే అసలు తప్పులే చేయకుండా ఉంచడానికి ఉపాధ్యాయులు ఉన్నారనే విషయం మరవరాద న్నారు.9వ తరగతి విద్యార్థులే ఈ దుస్సంఘటనకు పాల్గొనడం అంటే అందరు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమని గుండు సురేందర్ అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ కార్యదర్శి వీసం నరసయ్యతో పాటు ఉపాధ్యాయులు రమేష్, శ్రీను, లింగమూర్తి , సుధాకర్ శిరీష,పద్మ, నాగమణి, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ మదార్ గౌడ్



గూడూరు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య ) మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలను గురువారం రోజున మహబూబాబాద్ జిల్లా డిఐఈఓ మదార్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు కళాశాల అకాడమీ ఆఫీస్ రికార్డ్స్ తనిఖీ చేసి అధ్యాపకులతో చర్చించి రాబోయే మార్చి 2025 లో జరుగు వార్షిక పరీక్షల కొరకు విద్యార్థులను సంసిద్ధం చేసి ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని రాబోయే 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి విద్యార్థుల ను పాస్ అయ్యే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధ్యాపకులకు సూచన లు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు అధ్యాపకులు అధ్యాపకేతరులు అందరూ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై భౌతిక దాడులను ఖండిస్తున్నాం

### టిపిటిఎఫ్ పెద్ద వంగర మండల శాఖ



పెద్ద వంగర డిసెంబర్ 05 సూర్య మేజర్ న్యూస్ పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామం ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని తమ విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చాలని ప్రయత్నిస్తుంటే.దాన్ని నెపం గా తీసుకొని ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, వారి సంబంధీకులు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు దిగడం సర్వసాధారణమైపోయిందని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, విద్యార్థుల విపరీత ప్రవర్తన కు కారణాలను అన్వేషించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని టీపీటీఫ్ మండల శాఖ పక్షాన కోరుతున్నాము.మహబూబ్ నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నేపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్న పై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ రాష్ట కౌన్సిల్లర్ సోమారపు ఐలయ్య, మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ తెలిపారు. ఈ సందర్భం గా సోమారపు ఐలయ్య మాట్లాడుతూ విధ్యా బుద్దులు నేర్పుతున్న ఉపాధ్యాయులపై ఆకా రణంగా బౌతిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నేటి విద్యార్థులు, యువత సామాజిక రుగ్మతలకు అలవాటై సామాజిక మధ్యమాల ద్వారా చెడు లక్షణాలకు గురి అవుతున్న నేపధ్యం లో ఉపాధ్యాయ వర్గం సరైన నైతిక విలువలు నేర్పుతు, విధ్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుల పైన బౌతిక దాడులు చేయడం అమానుషం అన్నారు..అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా రాయచోడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాజస్ అహ్మద్ పై విద్యార్థులు, బయటి వ్యక్తులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, మరణించిన ఉపాధ్యాయుడికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని,లేనియెడల విద్యార్థులను చక్కదిద్దే చొరవకు ఉపాధ్యాయులు పూనుకోవడానికి జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులకు,సమాజానికి మధ్య అంతరాలు ఏర్పడడానికి ప్రభుత్వ విధానాలే కారణమని బహిరంగంగా ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని మాట్లాడడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇట్టి ఘటన ను నిరసిస్తూ జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల యందు భోజన విరామ సమయంలో నిరసనను వ్యక్తం చేశారు యాకయ్య, యుగేందర్ ,నరేష్,మల్లేశం, కోటేశ్వర్,హరిసింగ్,విజయలలిత, రమేష్,ప్రభాకర్,రాజేందర్, విద్యా సాగర్ , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మానవసేవే... మాధవసేవ

### అంతర్జాతీయ సేవకుల దినోత్సవ సందర్భంగా

### వృద్ధులకు పండ్లు,బ్రేడ్స్ ప్యాకెట్ పంపిణి

### త్వరలో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేస్తా

### సామాజిక విద్యావేత్త సేను రాజేష్



దంతాలపల్లి డిసెంబర్ 5(సూర్య మేజర్ న్యూస్)/ : మానవసేవే... మాధవ సేవగా భావించి తనకున్న దాంట్లో తోచిన సహాయం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఉన్న అమ్మ ఒడి అనాథ శరణాలయంలో అంతర్జాతీయ సేవకుల దినోత్సవం సందర్భంగా అనాథ వృద్ధులకు పండ్లు, బ్రేడ్స్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నానని రాబోవు రోజుల్లో ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. కార్యక్రమంలో మార్త శ్రీనివాస్,చిల్ల నిరంజన్,కారుపోతుల రాములు,ఊడుగుల ఐలయ్య,అనపర్తి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు





కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్, మాహబుబా బాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇజ్రాయిల్ దేశంలోని బెత్లహేములో కన్య మరియ గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటు న్నారని తెలిపారు.లోక మంతటని సమానంగా ప్రేమిస్తున్నాడు కనుకనే భూమధ్య పురంలో జన్మించాడు అని అన్నారు .అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షం ఉండేది అని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, డాక్టర్ ప్రీతా జడ్సన్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు.జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎస్ ఐ మురళీ ధర్ రాజ్,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు,మహమ్మద్ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈకార్యక్రమంలో కేసముద్రం పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్,జల్లె ఇశ్రాయేలు,కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్,వల్లాల కాశ్మీనాథ్, పిల్లి సారంగపాణి,కాలెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం వచ్చిన వారికందరికీ ఫెలోషిప్ బాధ్యులు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్పర్సన్



పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్: పరకాల పట్టణ వాస్తవ్యులు యాప్ర. హరి శంకర్-రమాదేవి ల కుమారుడు నాగరాజు-సుప్రియ ల వివాహం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో గురువారం వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు లావణ్య రమేష్ ఏకు రాజు. తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



### డాక్టర్ వేలూరి శారద పుట్టినరోజు వేడుకలలో భాగంగా టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ ఆధ్వర్యంలో

తొర్రూరు డిసెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఎఫ్. డబ్ల్యు. సి జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి డాక్టర్. వేలూరి శారద మేడం గారి జన్మదిన సందర్భంగా అమ్మపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల లో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల.సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు ఎగ్జామ్ మెటీరియల్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ శ్రీ తమ్మెర. లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అవసరార్థులకు %ఽ% అన్నార్తులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ల ముఖ్య ఉద్దేశమని దానిలో భాగంగా అమ్మాపురం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ %ఽ% ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశామని, జన్మనిచ్చిన గడ్డకు పాఠశాలలో ఓనమాలు నేర్పిన పాఠశాలకు సహాయం చేయడం చాలా సంతృప్తి ఇచ్చిందని , విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ శారద మేడం గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ ఎఫ్ డబ్ల్యు సి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వేలూరి శారద మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మాపురం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని, పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు %ఽ% గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ వారు స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమని, టీచర్స్ క్లబ్ వారు మొదటగా మా పాఠశాలను ఎంచుకోవడం చాలా సంతోషంగా ఉందని, టీచర్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ రేగురి శ్రీదేవి, జిల్లా లయన్ లీడర్ తమ్మెర వీరభద్రరావు , క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పోరెడ్డి వినోద్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి యాకూబ్ రెడ్డి , మరియు టీచర్స్ క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ కొత్తగట్టు కృష్ణ పాల్గొన్నారు.

# చిన్నారుల మేధాశక్తిని పెంపొందించడానికిప్రీ స్కూల్ కిట్ ఉపయోగపడుతుంది

### ఎమ్మెల్యే భూక్యమురళినాయక్ విద్యార్థులకు యూనిఫాములతో పాటు ప్రీస్కూల్ కిట్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నెల్లికుదురుడిసెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పాలన విజయవంతంగాఏడాది గడిచిన సందర్భంగా జరిపే ప్రజా పాలనపాలనలో భాగంగా చిన్నారుల మేధాశక్తిని పెంపొందించడానికి ప్రీ స్కూల్ కిట్ సహకరిస్తుందనిఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి నాలుగవ సెంటర్లో ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగాచిన్నారులకు యూనిఫాములను,ప్రీ స్కూల్ కిట్ ను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులచదువు ఆరంభానికి అంగన్వాడి కేంద్రాలే పునాదులని,అంగన్వాడి కేంద్రాలలోవిద్యార్థులకు కావలసినవిజ్ఞానం మెరుగవుతుందని,పౌష్టికరమైన ఆహారం అందుతుందనిఅన్నారు.ప్రభుత్వం నుండి చిన్నారులకు అందించే పౌష్కరమైన ఆహారంసవ్యంగా వారికి అందేలా చూసుకోవడం అంగన్వాడి టీచర్ల బాధ్యత అని అన్నారు.చిన్నారులఆలోచన విధానం,విజ్ఞానం మెరుగు అవడానికిప్రభుత్వంఅందించిన కిట్టుచాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోతహసిల్దార్ కే రాజు,ఎంపీ ఓ పద్మ,ఏ సి డి పి ఓవిజయలక్ష్మి,సూపర్వైజర్లు మల్లీశ్వరి, నాగమణి,అంగన్వాడి టీచర్లు విజయ,పద్మ, మాధవి, పద్మతదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





### ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో ఆంజనేయులు

పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్: పరకాల భవిత సెంటర్ లో మండల విద్యాశాఖ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను అందరితో సమానంగా చూడాలని అన్నారు. 2014 నుండి పరకాలలో భవిత సెంటర్ నడుస్తున్నదని అందులో ఎంతో మంది విద్యార్థులకు స్పీచ్ థెరపీ మరియు ఫిజియో తెరఫీ చేపించడం జరిగిందని దివ్యాంగులను సెంటర్ కు తీసుకు రావడానికి ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్, తదితరులు పాల్గొన్నారు..

# రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు



## భూమి మనకు ఇచ్చే అపారమైన వనరులలో నేల ముఖ్యమైనది

## ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో శ్రీనివాస్

పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్:గురువారం రోజున ప్రపంచ మృతిక (నేల)దినోత్సవం సందర్భంగా పరకాల మండలం లోని కామారెడ్డిపల్లె, పరకాల, రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి మనకు ఇచ్చే అపారమైన వనరులలో నేల ముఖ్యమైనది. భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, సారవంతమైన నేలను అందించటానికి ఇవి మన కర్తవ్యాలు. సహజ సూక్ష్మజీవుల సంరక్షణ:అధిక రసాయన ఎరువులు మరియు పురుగు మందుల వాడకంతో నేల జీవరాశులు నష్టపోతున్నాయి.జీవకార్మిక వ్యవసాయ పద్ధతులు అందరికి అందుబాటులోకి రావాలి.నల్ల, ఎర్ర, ఇసుక నేలలలోని నీటి నిల్వ సామర్థ్యాన్ని, పోషకాల అందుబాటును మెరుగుపరచాలి.వేసవి దున్నే విధానం:వాలుకు అడ్డంగా దున్నడం వల్ల భూమి కోతను నివారించవచ్చు.కర్బన పదార్థాలు మరియు నేల పొరలను కాపాడవచ్చు.దీన్ని నివారించేందుకు నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించాలి.వేలాది సంవత్సరాల నేల పరిరక్షణ:ఒక ఇంచు నేల తయారికి శతాబ్దాల సమయం పడుతుంది.భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమిని అందించడానికి మనమంతా కృషి చేయాలి.ప్రతిఒక్క రైతు మట్టిని పరీక్షించి, తగిన పద్ధతుల్లో సంరక్షించాలి. నేల మన సంపదబీ దాన్ని కాపాడటమే మన భవిష్యత్తు భద్రత అని అన్నారు .మట్టి పరీక్ష :రైతులు వేసే పంటలకు మీ మీ వ్యయసాయ భూమి లో ఏం ఏం పోషకాలు ఉన్నాయి, ఏ పోషకాలు తక్కువ ఉన్నాయి, ఏ పోషకాలు ఎక్కువ ఉన్నాయి, అనేది ఏ పోషకాలు ఇంకా అవసరం అనేది, మట్టి పరీక్షా ద్వారా తెలుసుకోవచ్చు అని అన్నారు. కావున ఒక ఎకరం వ్యవసాయ భూమి లో 8 నుండి 10 చోట్ల వి ఆకారం లో ఒక అడుగు ఒక పార తో గుంత తీసి వి ఆకారం లో ఉన్న గోడల నుండి పై పొర నుండి కింది వరకు ఒక పక్కకి మట్టిని సేకరించాలి,ఇలా సేకరించిన మట్టి పొలం గట్ల మీద, చెట్టు నీడలో, ఎరువు ఉన్న ప్రదేశం లో తీసుకోకూడదు, చెత్త చెదారం, రాళ్ళు లేకుండా తీసుకోవాలి 8నుండి 10 చోట్ల తీసుకున్న మట్టిని కలిపి 4 భాగాలుగా చేసి ఎదురు ఎదురు గా ఉన్న భాగాలని తీసి మిగితా మట్టి ని 500 గ్రాముల మట్టి ని కవర్ లో పెట్టి రైతు పేరు, పట్టాదారు నెంబర్, సెల్ నెంబర్, గత సంవత్సరం లో ఏ పంట, వేసారో వచ్చే సీజన్ లో ఏ పంట వేస్తారో, పేపర్ మీద రాసి మరో కవర్ లో పెట్టి మట్టి ఉన్న కవర్, పేపర్ ఉన్న కవర్ ని పిన్ చేసి భూసార పరీక్ష చేసుకొని మీకు భూసార ఫలితాలు తెలుసుకోవాలి. అని అన్నారు. ముఖ్యంగా ఈ వానాకాలంలో వరి పంట కోత చేసే రైతులు కొయ్య కాలు కాలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నాలని వరి కోయకాలను కాల్చవద్దని విజ్ఞప్తి చేశారు కాలబెట్టడం ద్వారా భూమిలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం మరియు సేంద్రీయ కర్బన పదార్థం అనేక సూక్ష్మ పోషకాలను నష్టపోతున్నాం కావున రైతులు వరి కొయ్యకాలను కాల్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అహ్మద్ రజా, శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష





### విజేతలకు బహుమతుల ప్రధానం

పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్:తెలంగాణ గణిత ఫోరం, నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక నడకూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణిత పరిక్ష " ను నిర్వహించినట్లు టీఎంఎఫ్ నడికూడ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్ బాబు,ప్రధాన కార్యదర్శి .రజనీకాంత్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నడికూడ మండల విద్యాశాఖాధికారి హాజరయ్యారు. ఈ పరీక్షల్లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితాన్ని ఇష్టంగా నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గణితాన్ని ప్రాథమిక స్థాయి నుండి నేర్చుకోవాలని తెలిపారు. అన్ని సబ్జెక్టుల కంటే గణితం విశిష్టమైనది. గణితం బాగా వచ్చిన వారు జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఈ ప్రతిభా పరీక్షలో మొదటి బహుమతి . రాంచరణ్ 10వ జడ్.పి.హెచ్.ఎస్ వరికోల్, రెండవ బహుమతి . సాయితేజ .10వ జడ్పిహెచ్ఎస్ వరికోల్. మూడవ బహుమతి . భరత్, 10వ జడ్.పి.హెచ్.ఎస్ నార్లపూర్ .లకు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ గణిత ఉపాధ్యాయులు . కళ్యాణి, . రాజయ్య, బాలాజీ సునిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు భూమిని సంరక్షించడంలో ముందుండాలి

## మండల వ్యవసాయ అధికారిని యాస్మిన్

## ప్రపంచ మృత్తిక దినోత్సవంలో

## రైతులకు అవగాహన కల్పించిన ఎం ఏ ఓ



నెల్లికుదురు డిసెంబర్ 5 మేజర్ న్యూస్(సూర్య) ప్రతి రైతు పండించే పంట పొలాలు ఎటువంటి నష్టానికి గురికాకుండా సంరక్షించడంలో ముందుండాలని మండల వ్యవసాయ అధికారిని యాస్మిన్ బేగం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పంట పొలాలలో ప్రపంచ మృత్తిక దినోత్సవం పురస్కరించుకొనిపంట పొలాలువేసే నేలను సురక్షితంగా ఉంచుకోవడానికి ఎంఏఓ యాస్మిన్ రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పంట పూర్తయిన వెంటనే భూమి సారవంతం కోల్పోకుండామరింత సారవంతంగా మారాలంటే వరి కొయ్యకాలను కాల్చకుండా కుల్లిపోయేలా చేస్తేపొలాలలో జీవ రసాయనాలు అభివృద్ధి చెందినేల మరింత సారవంతంగా మారుతుందని అన్నారు.నేల ప్రాముఖ్యత తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు నిర్వహించాలనిఅన్నారు.వరి కోయకాలను కాల్చకుండా కుళ్ళపెట్టడం ద్వారా పర్యావరణాన్ని రక్షిస్తూ నేలను సారవంతంగా మార్చుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలోఏ ఈ ఓ లు ప్రవీణ్,చందన,ప్రతిభ, రవి,మణికంట రైతుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా నాగరాజు



శాయంపేట, డిసెంబర్ 5, ( సూర్య న్యూస్) : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శాయంపేట గ్రామానికి చెందిన సాధు నాగరాజు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో ఆయన అత్యధికంగా ఓట్లు సాధించి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కూనూరు రాకేష్ గౌడ్



హసన్పర్తి, డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య).తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఎన్నికల్లో ఎలక్షన్ కమిటీ నూతనంగా ఎన్నికైన అభ్యర్థులను గురువారం ప్రకటించింది. వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా హసన్పర్తి మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన కూనూరు రాకేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, పార్టీ అభిమానులకు ఓటు వేసి గెలిపించిటువంటి యువతకి రాకేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, పార్టీ బలోపేతంకై కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

## మృతిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన సదస్సు

### రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు



పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్: ప్రపంచ మృతిక (నేల)దినోత్సవం సందర్భంగా గురువారం పరకాల మండలం నాగారం రైతు వేదిక లో రైతులకు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతు భూమి మనకు ఇచ్చే అపారమైన వనరులలో నేల ముఖ్యమైనది. భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, సారవంతమైన నేలను అందించటానికి నేల ఆరోగ్యం కాపాడే బాధ్యత మనందరి మీద ఉన్నది. అని తెలిపారు.సహజ సూక్ష్మజీవుల సంరక్షణ. అధిక రసాయన ఎరువులు మరియు పురుగు మందుల వాడకంతో నేల జీవరాశులు నష్టపోతున్నాయి.జీవకార్మిక వ్యవసాయ పద్ధతులు అందరికి అందుబాటులోకి రావాలి.నల్ల, ఎర్ర, ఇసుక నేలలలోని నీటి నిల్వ సామర్థ్యాన్ని, పోషకాల అందుబాటును మెరుగుపరచాలి.

పచ్చిరొట్ట పంటల వాడకం జీలుగా, జానుము, పిల్లిపెసర ద్వారా నేల సారవంతతను పెంచుకోవచ్చు .సుష్మాపోషకాల కొరతను గుర్తించి, సహజ పద్ధతుల్లో తీర్చాలని రైతులకు తగు సూచనలు ఇచ్చారు.

### నర్సరీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ శ్రీను





పరకాల రూరల్ డిసెంబర్ 5 మేజర్ న్యూస్:నడికుడ మండలం కంటత్మకూరు గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీ ఆవరణలో చేపడుతున్న నర్సరీ పనులను హనుమకొండ జిల్లా డిఆర్డిఓ శ్రీను పరిశీలించారు. రాబోయే కాలానికి తగిన మొక్కలను పెంచాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో రాజయ్య ఇంటి వద్ద పశు వులపాక నూతన నిర్మాణానికి ముగ్గు బోసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఏపీవో విద్యావతి ఈసీ పంచాయతీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శి భార్గవి టి ఏ సుమలత మరియు ఫీల్డ్ అసిస్టెంట్ మరియు కరోబార్ తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ కుష్టు వ్యాధి (లెప్రసీ) నిర్మూలన ర్యాలీ




హనుమకొండ డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య) జాతీయ కుష్టు వ్యాధి (లెప్రసి) నిర్మూలన ర్యాలీ కార్యక్రమం లో భాగంగా నూతన లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేలెన్సు ఎల్ సి డి సి ప్రోగ్రాం లో గురు వారం శాయ%శీ% పేట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధి లో నిర్వహించిన అవగాహన ర్యాలీ ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పి మైకేల్ సుకుమార్, అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% లో ఏఎన్ఎం లు, ఆశా లతో సమావేశం నిర్వహించి డిసెంబర్ 2 నుంచి నిర్వహిస్తున్న సర్వే వివరాలను సమీక్షించారు. రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పి మైకేల్ సుకుమార్ మాట్లాడు తూ ఈ నెల 15 వరకు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తమ ఏరియాలో నిర్వహించాలని, అలాగే కుష్టు వ్యాధి లక్షణముల గురించి ప్రజల లో అవగాహన కలిగించాలన్నారు. ప్రపంచం లో భారత దేశం లోనే ఎక్కువ సంఖ్య లోనే కేసులు నమోదు అవుతున్నాయని, వీటిలో 6% పిల్లలలో నమోదు అవుతున్నాయని,తొలి దశ లోనే లెప్రసీని గుర్తించినట్లైయితే (ఎం డి టీ) ఈ ఎం చికిత్స తో 6 నెలల నుండి 12 నెల లో నయం చేయవచ్చు అన్నారు. అలక్ష్యం చేసినట్లేయితే అంగ వైకల్యానికి దారి తీస్తుందన్నారు. అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఒంటి పైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపించాలని, ఇది వంశపరపర్యంగా వచ్చే వ్యాధి కాదని కుష్టు వ్యాధి పట్ల ఉన్న భయాన్ని విడాలని సర్వే కు వస్తున్న సిబ్బంది కి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉదయం పూట ఆశాలు నిర్వహిస్తున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, సూపర్ వైజర్ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్త లు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఖండించండి



### టీపిటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య

కొత్తగూడ, డిసెంబర్ 05 (మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని టీ పి టీ ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయచోటి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాడిలో మరణించిన ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్ మృతి పట్ల గురువారం నాడు ఓటాయి పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం ప్రకటిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో వ్యక్తిగత కుటుంబ సమస్యలు ఎన్ని ఉన్నా పక్కన పెట్టి వారి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే క్రమంలో వారి చేతిలోనే చనిపోవడం బాధాకరం అత్యంత దారుణం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రభుత్వం ఇతర సమాజం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నరసింహారావు, యాదగిరి కోటేశ్వర్ ,సుధాకర్, రమ శ్యామల, పాల్గొన్నారు.

## దివ్యాంగులను సన్మానించిన అధికారులు





ధర్మసాగర్ డిసెంబర్ 5 (మేజర్ న్యూస్) అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని పైకి ఎదగాలని ధర్మసాగర్ మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం సర్వ శిక్ష అభియాన్ కేంద్రంలో ఎంఈఓ డాక్టర్ రాందాన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి తల్లిదండ్రులు మనో ధైర్యం కలిగి ఉండాలని పిల్లల్లో శక్తి, సంకల్ప ధైర్యం, అధికంగా ఉంటుందని వాటిని సక్రమంగా తల్లిదండ్రులు దివ్యాంగులకు తెలియజేసినట్లయితే వారు ఎంతో ఎత్తుకు ఎదుగుతారని అన్నారు. అవయవాలు లేకుండా దివ్యాంగులుగా వారు జన్మించడం భగవంతుడు చేసిందే తప్ప తల్లిదండ్రులు గాని సమాజం కానీ ఎవరు ఏమి చేసింది కాదని అన్నారు. అవయవ లోపం ఉన్న వారిలో దేవుడు అధిక తెలివితేటలను ఇస్తాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికలోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శివచరణ్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్5,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన రాపోలు శివ చరణ్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గురువారం శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ కడియం కావ్య,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలకు అనుగుణంగా వారి సహకారంతో పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువజన కాంగ్రెస్ నాయకులతో కలసి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గ్రామాన గ్రామాన ప్రజలకు వివరిస్తానని తెలిపారు.తన గెలుపు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## గణితంలో ప్రతిభాపాటవ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



శాయంపేట, డిసెంబర్ 5, ( సూర్య న్యూస్ ): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికల) లో గణిత ఫోరం టైం పేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం అధ్యక్షులు శ్రీరామ్ అధ్యక్షతన కేజీబీవీ, ఎం జె పి, టీజీ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని 11 పాఠశాలల బాల, బాలికలు 33 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యసన ఫలితాలు గల ఛార్ట్స్ ను 6 నుండి 10వ తరగతి వరకు పాఠశాలకు ఐదు చొప్పున ఎం ఈ ఓ బిక్షపతి మరియు జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల శాయంపేట హెచ్ఎం శ్రీలత చేతుల మీదుగా టీఎంఎఫ్ మండల శాఖ ద్వారా విడుదల చేశారు. నీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నేను కీర్తన (కేజీబీవీ ), ద్వితీయ స్థానంలో ఏ చందన ( జడ్.పి.హెచ్.ఎస్) పత్తిపాక, తృతీయ స్థానంలో ఎన్ అక్షయ జడ్.పి.హెచ్.ఎస్ (గర్ల్స్ ) ప్రతిభ కనపరిచారని, సోషల్ వెల్ఫేర్ మరియు ఎం జె పి విభాగంలో శ్రీ శివ సాయి ప్రదీప్, ద్వితీయ స్థానం కే సాత్విక్, తృతీయ స్థానంలో కే గణేష్ నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గట్ల ఖాళీపర్తి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మంత్రి శ్రీనివాస్ ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి రూ,, 500 నగదు బహుమతిగా ప్రకటించారు. మండల స్థాయిలో గెలుపొందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో ఈ నెల 11వ తేదీన జరిగే టాలెంట్ టెస్టులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి కవిత, కోశాధికారి డింగరి మధు, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన తూర్పు నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన పోలేపాక ఉదయ్



కాజీపేట డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ కి చెందిన నాయకులు పోలేపాక ఉదయ్ ని తూర్పు నియోజకవర్గ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని వెల్లడించారు.

## ఘంటసాల వర్ధంతి సందర్భంగా సినీ సంగీత విభావరి నిర్వహణ





వరంగల్ లీగల్: డిసెంబర్ 5 :మేజర్ న్యూస్ (సూర్య) అమర గాయకుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతి సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ వెనుక పల్లి తిరుపతయ్య సారధ్యంలో సాయి మీరా కల్చరల్ సొసైటీ ప్రాంగణంలో సినీ సంగీత విభావరిని బుధవారం సాయంత్రం నిర్వహించారు. నవంబర్ 15న సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతిని కలుపుకొని నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో స్థానిక స్థానికేతర గాయని గాయకులు ఘంటసాల సినీ గేయాలు,సూపర్ స్టార్ కృష్ణ నటించిన చలన చిత్రాల్లోని పాటలు పాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కవి సంగీత ప్రియులు పొట్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల జయంతి,సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి సందర్భంగా సినీ విభావరిని వరంగల్ నగరంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రమంలో ఇటీవల నూతనంగా నిర్మించిన కాళోజి కళాక్షేత్రంలో కళాకారులను ప్రోత్సహించే విధంగా కళాక్షేత్రాన్ని ఉపయోగించుకోవడానికి తక్కువ ధరకు ఇప్పించే ప్రయత్నం జిల్లా యంత్రాంగం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోతన చారి,కళా చిత్ర, మాధవి టీవీ రమేష్, రాహుల్, భువన, గబ్బెట సుధాకర్ కొక్కొండ రేణుక, జి నరసింహ చారి, ఎం ఉపేందర్ ,రామేశ్వర చారి రమేష్, సనాశ్రీ, రామ్మూర్తి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, వీర ప్రకాష్ ఎల్లయ్య అంజలి నీరజ శీతాల రాఘవేందర్ మధుసూదన్ ,వెంకట పద్మావతి, మంజుల ప్రభాకర్ రంగనాథ్ స్వప్న చంద్రశేఖర్ పరమేశ్వరి రాధిక, స్వరూప రాణి పద్మజ,వినుత తదితర కళాకారులు పాల్గొన్నారు

## వర్ధన్నపేటలో ఘనంగా వికలాంగుల దినోత్సవం





వర్ధన్నపేట,05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలోని భవిత సెంటర్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఈసిఎంఓ సుభాష్ హాజరై మాట్లాడారు.సర్వశిక్ష అభియాన్ ద్వారా వికలాంగులకు కల్పించే ప్రోత్సాహకాలను, పథకాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దివ్యాంగ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి రేణుకా రాణి,వాణి, భాస్కర్,సిఆర్పి లు రమాదేవి,ఉపాధ్యాయులు ప్రసూన,సంధ్యారాణి,వెన్నెల,జ్యోతి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పత్రి భాను ప్రసాద్ గెలుపు



### రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను ప్రసాద్



వర్ధన్నపేట,05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో వర్ధన్నపేట మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పత్రి భాను ప్రసాద్ బరిలో నిలిచి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి పత్రి భాను ప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ల సహకారంతో యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తూ పార్టీ పటిష్టానికి బాధ్యతగా పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యాదగిరి, మహిళా నాయకురాల్లు తీగల సునీతా, పాక సుజాత, యువజన కాంగ్రెస్ నాయకులు ముంజ కృష్ణ, విలాసారపు వెంకట్, గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మార్కెట్ డైరక్టర్ కొట్టం రాము



ఇనుగుర్తి, డిసెంబర్ 05, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కొట్టం రాము మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గురువారం ఎన్నిక అయ్యారు.ఇండియన్ యువజన కాంగ్రెస్ పార్టీ సమక్షంలో యువజన విభాగంలో ఎన్నికలు నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 943 ఓట్లతో కొట్టం రాము గెలుపొందారు.2017 లో కేసముద్రం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా,ఇనుగుర్తి గ్రామ బూత్ అధ్యక్షులు గా,2021 డిసెంబర్ లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా 2024 అక్టోబర్ నుండి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని,ప్రతీ కార్యకర్తకు ఎల్లవేళల సహాయం చేస్తానని,గెలుపుకు సహకరించిన డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,మహబూబాబాద్ డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఇనుగుర్తి గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్,యువజన నాయకు లతో పాటు ఓటు వేసిన ప్రతీ యువతి యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట డిసెంబర్ 5 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి కాజిపేట లోని 62వ డివిజన్ రెహ్మత్ నగర్ లో రూ.40లక్షలతో సీసీ డ్రెన్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మరియు కాలనీలోని పెద్దలు కొబ్బరికాయలు కొట్టి పూజను ప్రారంభించిన ప్రారంభించడం జరిగింది. అనంతరం శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి మీడియా తో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా పాలనలో కాజిపేట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పదం లో తీసుకెళ్తానని అన్నారు. అనంతరం 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతు 62వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల రెవెన్యూ ఆఫీసర్ భావ్ సింగ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, కుంటి కుమారస్వామి, మొహమ్మద్ అంకుష్, మొహమ్మద్ రఫీ, అధికార ప్రతినిధి కుమ్మరి నీలక్క, 62 డివిజన్ అధ్యక్షురాలు, ఎమ్.వి సమతా రాజు, రజియా, సులోచన, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పాక ఓం ప్రకాష్, సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, పోగుల సీను, మంతుర్తి బొంద్యాల్, శివరాం, కూకట్ల రమేష్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, రాజకుమార్, భైరబోయిన అశోక్, రమేష్, బి రాము, ఓజ్జా కరుణాకర్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా





**బిజెపి నాయకులు పిచ్చి కూతలు మానుకోవాలి**

**మీరు దోచుకొని,దాచుకున్నందుకే**

**వర్ధన్నపేట ప్రజలు బుద్ధి చెప్పారు**

**యువజన కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా**

**ఘన విజయం సాధించేలా కృషి**

**చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేఆర్ దిలీప్ రాజ్ ఘన విజయం**

**ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట , 05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):గత పదేళ్ల రాక్షస నియంత పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రజలను ఆ కష్టాల నుండి ప్రజలకు విముక్తి కలిగించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భూకబ్జా, దోపిడిదారుల నుండి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు విముక్తి కలిగించేందుకు నేను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కు శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేఆర్ దిలీప్ రాజ్ అనే తనని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సైనికుడికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన తండ్రి కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే తను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పార్టీ నియమనిబంధనలు పాటిస్తూ జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.అదేవిదంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు పార్టీలో ప్రభుత్వంలో రావాల్సిన నామినేటెడ్,తదితర పదవులు కష్ట పడిన కార్యకర్తలకు దక్కేలా చొరవ చూపుతానని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రభుత్వానికి,యూత్ కాంగ్రెస్ నాయకులకు వారధిలా పనిచేస్తానన్నారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూవరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషి, అందరికి ఆశీర్వాదంతోనే ఇంతటి ఘనవిజయం దక్కిందని అన్నారు.గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఒక ఏడాది కాలంలో జరుగుతుందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ,ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి,రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఎమ్మెస్పీ ధర ఇచ్చి అలాగే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు,అలాగే మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల కోసం సుమారు 60 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.సీఎం రేవంత్ నాయకత్వంలో ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు.

ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.మంచి చేసే ఆలోచనతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని అలాగే తాను కూడా దోచుకుని దాచుకునేందుకు రాలేదని,ప్రజల సంక్షేమం కోసమే వచ్చానని తెలిపారు.గత ప్రభుత్వం లో వర్ధన్నపేట నియోజకవర్గ దళిత,బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని,ఆ గొప్ప ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ప్రజలందరు ఆశీర్వదించి గెలిపించి పంపిస్తే వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు.స్కీంలను స్కామ్ లుగా మలుచుకొని అవినీతి అక్రమాలకు పాల్పడిన బిజెపి నాయకులు పిచ్చి కూతలు కుస్తున్నారని,ఖబర్దార్ బిడ్డ అంటూ హెచ్చరించారు.తను ప్రజాసేవ చేసేందుకే ప్రజల్లోకి వచ్చానని,అంతేకానీ మీలాగా ప్రజలను గాలికి వదిలేసి స్వార్థ రాజకీయాల కోసం బలి చేసే నాయకుడిని కాదని,తస్మాత్ జాగ్రత్త అంటూ మండిపడ్డారు.మాటలు మాట్లాడే ముందు ఒకసారి పునరాలోచించుకొని మాట్లాడాలని హితువు పలికారు.తనది దళిత నియోజకవర్గమని ముఖ్యమంత్రితో కొట్లాడి నియోజకవర్గానికి 3500 కాకుండా 5వేల ఇండ్లు ఇవ్వాలని కేటాయించాలని డిమాండ్ చేస్తూ తన నియోజకవర్గం గత పది ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్ని శాఖల నుంచి ఎక్కువ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మామునూరులోని ఎన్ సి సి కేడెట్లకు ఫైరింగ్ లో శిక్షణ





వరంగల్,05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):4వ తెలంగాణ ఎన్ సి సి వాయు విభాగం వరంగల్ వారెంట్ ఆఫీసర్ శర్మ,కర్పరల్ ఫణి ఆధ్వర్యంలో ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖిలా వరంగల్,జెడ్ పి హెచ్ ఎస్ వర్ధన్నపేట్ కు చెందిన 45 మంది ఎన్ సి సి కెడెట్లకు ఫైరింగ్ లో శిక్షణను మామునూరులోని ఎయిర్ ఫీల్డ్ లో ఇచ్చారు.ఫస్ట్ ఆఫీసర్ మనుజేందర్ రెడ్డి,థర్డ్ ఆఫీసర్ చింతం నాగరాజులు,వెపన్ ట్రైనింగ్ పై అవగాహన కల్పించారు.విద్యార్థులు 22 రైఫిల్ తో ఫైరింగ్ చేసి ఉత్తమ ప్రతిభను కనబరిచారని వారన్నారు. అనంతరం మామునూరు సిఐ శిక్షణ ప్రదేశాన్ని సందర్శించి విద్యార్థులు దేశభక్తి కలిగే ఉండి సైనికులుగా చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నర్సాపూర్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక (నేల)దినోత్సవ కార్యక్రమం





## -మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి

వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 5 మేజర్ న్యూస్ సూర్య: ఈరోజు మండల కేంద్రంలోని నర్సాపూర్ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాకవారి ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక ట నేల )దినోత్సవ కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి రైతులను ఉద్దేచించి మాట్లాడారు. రైతులందరు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తప్పని సరిగా మట్టి పరీక్ష చేసుకోవాలని, అదే విధంగా మట్టి నమునా తీసుకొని మట్టి పరీక్షలో వచ్చిన రిపోర్టు ఆధారంగా రైతులు తమ భూమి స్వభావనికి అనుగుణంగా ఎరువులు వేయాలని అన్నారు. అనంతరం రైతులతో నేల మన సంపద దాన్ని కాపాడటమే మనబాధ్యత అని అన్నారు. భవిష్యత్తు – భద్రత నేల ఆరోగ్యమే మానవాలికి ఆరోగ్యం అని ఆమె గ్రామ రైతులకు తన అమూల్య మైన సలహాలను ,సూచనలను రైతులకు అవగహన కల్పించడ మైనది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రమణ ,రాజశేఖర్,రైతు సోదరులు పాల్గొన్నారు.

### రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి తుమ్మల,ప్రభుత్వ ప్రధాన సలహాదారు నరేందర్ రెడ్డి లను కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని



వరంగల్,05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు అన్నారు.ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రైతు పండుగ బహిరంగ సభను విజయవంతం చేసిన సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలను టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, డైరెక్టర్లు బోజా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం విద్యార్థులకు ఆటల పోటీలు.. బహుమతుల ప్రదానం



ఐనవోలు,05డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య):ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో , పాఠశాల ప్రధానో పాధ్యాయులు మంద సదానందం అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్,వైస్ చైర్మన్ గోనె రాజు,ముఖ్య సలహాదారు మహమ్మద్ రఫీ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వప్న,ప్రవళిక, ఈఐఆర్పి వసంత,భవన్,తదితరులు పాల్గొన్నారు.